ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -96 పేజీలు - 08 వెల - 06/- గురువారం 17 జులై 2025

# మిథున్ రెడ్డికి లుకౌట్ నోటీసులు

**లిక్కర్ కేసులో ఏ4గా ఉన్న మిథున్ రెడ్డి**
**ముందస్తు బెయిల్ పిటిషన్ ను నిన్న కొట్టేసిన హైకోర్టు**
**దేశం విడిచి వెళ్లకుండా లుకౌట్ నోటీసులు జారీ**



అమరావతి,**జూలై 16( రిపబ్లిక్ న్యూస్)** వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏపీ పోలీసులు భారీ షాక్ ఇచ్చారు. లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్న ఆయనపై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో ఆయన ఏ4గా ఉన్నారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం ఆయన ప్రయత్నించారు. అయితే, ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వడానికి హైకోర్టు తిరస్కరించింది. ఆయన పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ ను కొట్టివేస్తూ ఏపీ హైకోర్టు నిన్న తీర్పును వెలువరించింది. ఈ క్రమంలోనే మిథున్ రెడ్డి దేశం విడిచిపోకుండా... ముందస్తు జాగ్రత్తలో భాగంగా పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. విదేశాలకు వెళ్లాలంటే అనుమతి తీసుకోవాలని నోటీసుల్లో పేర్కొన్నారు.



# జలవివాదాలకు ఉన్నతస్థాయి కమిటీ

## సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ

**ఇచ్చిపుచుకునే వాతవరనంలో చర్చలు జరిగాయన్న నిమ్మల**

న్యూఢిల్లీ,**జూలై 16( రిపబ్లిక్ న్యూస్) :**
తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి అడుగు పడింది. చర్చల ద్వారా పరిష్కరించుకోవడంతో పాటు కమిటీ ఏర్పాటు చేసి ముందుకు సాగాలని నిర్ణయించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వరంలో జరిగిన భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది.. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు..

మిగతా 2లో






2లో

## జగన్ క్వాష్ పిటిషన్‌పై విచారణ వాయిదా

**సింగయ్య మృతి కేసులో తమపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టివేయాలన్ పిటిషన్లు మరో రెండు వారాలకు విచారణను వాయిదా వేసిన హైకోర్టు**



## నాడు మీరేం చేశారు?... చర్చకు సిద్ధమా?

**జగన్ కు నాదెండ్ల మనోహర్ సవాల్**
**జగన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్న నాదెండ్ల**
**జగన్ అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం**

2లో

## ‘పీఎం ధన్ ధాన్య కృషి యోజన’కు మంత్రివర్గం ఆమోదం

**కీలక నిర్ణయాలు తీసుకున్న కేంద్ర మంత్రివర్గం**
**శుభాంశు శుక్లాను అభినందిస్తూ తీర్మానం**
**మంత్రివర్గ సమావేశ వివరాలను వెల్లడించిన అశ్వినీ వైష్ణవ్**



న్యూఢిల్లీ,**జూలై 16( రిపబ్లిక్ న్యూస్) :**
కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ‘పీఎం ధన్ ధాన్య కృషి యోజన’ పథకానికి ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. వ్యవసాయం, అనుబంధ రంగాలు అభివృద్ధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేయనున్నారు.

మిగతా 2లో



## ప్రభుత్వానికి విపత్తుగా శాంతిభద్రతలు

**ఫుల్ టైమ్ హెూంమంత్రి లేకపోతే ఏం జరుగుతుందో చూస్తున్నాం: కేటీఆర్ ఫైర్**
**24 గంటల్లోనే ఇద్దరు రాజకీయ నాయకులు హత్యకు గురయ్యారన్న కేటీఆర్**
**రాజకీయ ప్రత్యర్థులను వేధించడం కోసం అధికార యంత్రాంగం పని చేస్తోందని విమర్శ**

2లో

## తప్పుడు కేసులకు లెక్క తేలుస్తాం

- రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో అధ్వాన్న పరిస్థితి
- కేసులకు భయపడేది లేనేలేదు
- వడ్డీతో సహా చెల్లించడంఖాయం
- ఈ ప్రభుత్వం మహా అయితే మూడేళ్లు ఉంటుంది
- కావాలనే తన పర్యటనలో రెచ్చగొట్టే చర్యలు
- చేసిన అప్పులకు చంద్రాబు లెక్కలు చెప్పాలి
- మీడియా సమావేశంలో మండిపడ్డ జగన్



అమరావతి,**జూలై 16( రిపబ్లిక్ న్యూస్) :**తమపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా.. భయపడేది లేదు, ప్రజల తరపున పోరాటం ఆగేది లేదు అని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తెలిపారు. పెట్టిన తప్పుడు కేసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం అని వార్నింగ్ ఇచ్చారు. మహా అయితే కూటమి ప్రభుత్వం మరో మూడేళ్లు ఉంటుందని,

మిగతా 2లో

# జమ్మూకశ్మీర్ కు పూర్తి రాష్ట్ర హెూదాను పునరుద్ధరించాలి

## మోదీకి రాహుల్ గాంధీ, ఖర్గే లేఖ

ప్రధాని మోదీకి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. ఈ నెల 21న ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో జమ్మూకశ్మీర్ కు పూర్తి స్థాయి రాష్ట్ర హెూదాను పునరుద్ధరించాలని కోరారు. లఢఖ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ కింద చేర్చాలని డిమాండ్ చేశారు. జమ్మకశ్మీర్ కు రాష్ట్ర హెూదాను పునరుద్ధరిస్తామని గతంలో మీరు హామీ ఇచ్చారని రాహుల్, ఖర్గే గుర్తు చేశారు. గత ఐదేళ్లుగా జమ్మూకశ్మీర్ ప్రజలు పూర్తి రాష్ట్ర హెూదా కోసం డిమాండ్ చేస్తున్నారని అన్నారు. వారి అభ్యర్థన న్యాయసమ్మతమైనదని చెప్పారు. గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్ర హెూదా ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని... జమ్మూకశ్మీర్ విషయంలో ఆలస్యం చేయడంలో అంతర్యమేమిటని ప్రశ్నించాయి.





# నిన్నటి తరం ఆయుధాలతో నేడు విజయం సాధించలేం..

**ఆపరేషన్ సిందూర్‌పై సీడీఎస్ చౌహాన్ సంచలన వ్యాఖ్యలు**

**భారత సైన్యం ఆధునీకరణపై దృష్టి సారించాలన్న సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్**
**ఆధునిక యుద్ధ సన్నాహాల్లో సైబర్ దాడులు, డ్రోన్ ఆధారిత దాడులు కీలక పాత్ర పోషిస్తున్నాయని వ్యాఖ్య**
**మన శత్రువులు నిరంతరం కొత్త సాంకేతికతలను అవలంబిస్తున్నారన్న జనరల్ చౌహాన్**

2లో



# జలవివాదాలకు ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు అంగీకారం

(మొదటి పేజీ తరువాయి)

గోదావరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.. ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి. మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు- పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు.. ఇక, తెలంగాణ ప్రస్తావించిన పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయి.. కాబట్టి, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం నేతృత్వంలో ఇరు రాష్ట్రాలకు చెందిన సాంకేతిక నిపుణులు, పాలనాపరమైన అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ- ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్ తో పాటు, ఇతర అన్ని అంశాలను కూడా ఈ ప్రత్యేక కమిటీ- పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటుంది. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ- ఏర్పాటు- చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్టు- తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ- ఏర్పాటు- చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని మంత్రి నిమ్మల



రామానాయుడు వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నా రన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ- నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు- చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకారించిదన్నారు. అలాగే -టె-లిమెట్రీ- ఏర్పాటు-కు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు- ఈ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశంలో పోలవరం- బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు- తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీ-ఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ది చేకూరుతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం.అలాగే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు- తెలుస్తుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆ ప్రాజెక్టుల విషయంలో సీఎం చంద్రబాబు ఎటువంటి అభ్యంతరం తెలపలేదని తెలుస్తుంది.

# తప్పుడు కేసులకు లెక్క తేలుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఆ తర్వాత అన్నీ చెల్లిస్తామని హెచ్చరించారు. రాష్ట్రాన్ని శ్రీలంక చేస్తున్నారని తమపై అభాండాలేశారని, సీఎం చంద్రబాబు ఏడాదిలోనే రూ.లక్షా 75 వేల కోట్లు అప్పులు చేశారని విమర్శించారు. ఎవరికీ ఏ స్కీమ్ ఇచ్చింది లేదు అని, మరి ఎవరి జేబుల్లోకి డబ్బులు వెళ్లాయో తెలియదన్నారు. చంద్రబాబు ఇప్పటికైనా తప్పు తెలుసుకో అని, ఆలోచన మార్చుకో అని వైఎస్ జగన్ సూచించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ... '18 వేల కోట్లు- ప్రజలపై విద్యుత్ భారం మోపారు. ఏం పెరిగినా ఎవరూ మాట్లాడకూడదు, పెరిగిన బ్రతుకు భారం గురించి ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారు. నాణ్యత లేని పనులు జరిగినా.. ఒక్క రూపాయికే భూములు ఇస్తున్నా ప్రశ్నించకూడదు. మేం మంచి జరిగేలా పీపీఏలు చేసుకున్నా.. ఇవాళ 4.60 రూపాయలకు పీపీఏ చేసుకున్నా అడగకూడదు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడేది లేదు, ఆగేది లేదు. చంద్రబాబు పెట్టిన తప్పుడు కేసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం. మహా అయితే కూటమి ప్రభుత్వం మరో మూడేళ్లు ఉంటుంది. ఆ తర్వాత అన్నీ చెల్లిస్తాం అని హెచ్చరించారు. ఇండో సోల్ కంపెనీకి గతంలో చేవూరు, రావూరులో ఇచ్చాం. అక్కడ రైతులు సంతోషంగానే భూములు ఇచ్చారు. వాళ్ల కోసం సేకరించిన భూములు వాళ్లకు ఇవ్వలేదు. అక్కడ వాళ్లకు పొగపెట్టి కరేడు పొమ్మన్నారు. రెండు పంటలు పండే భూములు ఇవ్వటానికి రైతులు ఇష్టంగా లేరు. బీపీసీఎల్ ల్యాండ్ ఇవ్వాలనుకుంటే మరోచోట ఇవ్వొచ్చు కదా. కృష్ణపట్నం పోర్టులో రామోజీరావు బంధువులకు 10 వేల ఎకరాలు భూమి ఉంది. ప్రకాశం జిల్లాలో కూడా చాలా భూమి అందుబాటులో ఉంది. ఫ్యాక్టరీలు రావాలనా లేదా వద్దనా? మీరు ఇదంతా చేస్తున్నారు. అనేక ఫ్యాక్టరీల యాజమాన్యాలు వీరి దెబ్బకు వెళ్లిపోతున్నారు. బెదిరించి, బ్లాక్ మెయిల్ చేసి సొమ్ము చేసుకోవాలని ఇదంతా చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. గతంలో మెరుగైన పోలీసింగ్ ఉండేది. ఎవరి మీద వివక్ష చూపించకుండా సమస్యల పరిష్కారం జరిగేది. ఇవాళ పోలీస్ అధికారులు చంద్రబాబు మాట వినకపోతే.. డీజీ స్థాయి అధికారి అయినా తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. పీవీ ఆంజనేయులు, సునీల్ కుమార్, సంజయ్ కుమార్, కాంతి రాణా టాటా, విశాల్ గున్నీ లాంటి అధికారులను వేధిస్తున్నారు. చాలా మంది పోలీస్ అధికారులకు అసలు పోస్టింగ్ లు లేవు. 8 మంది డీఎస్పీ లు సస్పెండ్, 80 మంది ఇన్స్పెక్టర్లు, వందల మంది కానిస్టేబుళ్లు పోస్టింగులు లేకుండా ఉన్నారు. ఏపీ డీజీపీ ఒక మాఫియా డాన్. ఒక నియోజకవర్గంలో ఏ పరిశ్రమ నడపాలన్నా ఎమ్మెల్యేకి కట్టే కప్పం కాకుండా పోలీసులు వసూలు చేస్తున్నారు. సగం వీళ్లు, మిగతా సగం పెద్దబాబు, చిన్నబాబుకు పంపిస్తున్నారు. ఇవన్నీ చూసి కొందరు ఐపీఎస్ అధికారులు రాజీనామాలు చేసి వెళ్లిపోతున్నారు. సిద్ధార్థ్ కౌశల్ లాంటి యువ అధికారి వేధింపుల వల్లే రాష్ట్రాన్ని, ఉద్యోగాన్ని వదిలి వెళ్లిపోతున్నారు. డీఐజీలతో వసూళ్లు చేయించి మొత్తం తమ దగ్గరకు తెప్పించుకుంటున్నారు. చంద్రబాబు ఇన్నాళ్లు రాజకీయాలు ఎలా చేశారు?. రాజకీయ పార్టీల హక్కులు ఆయనకు తెలియవా?. ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు రాజకీయ పార్టీలకు లేదా?. రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితులకు గుడివాడ ఘటన అద్దం పడుతుంది. జెడ్పీ చైర్మన్ హారికపై టీడీపీ సైకోలు కర్రలతో, రాళ్ళతో దాడి చేసిన ఘటన. ఆమె చేసిన తప్పేంటి అని అడుగుతున్నా?. ఆమెపై ఎందుకు దాడి చేశారు, దుర్భాషలాడారో కూటమి నేతలు చెప్పాలి. చంద్రబాబును ప్రశ్నించే కార్యక్రమాన్ని ఏర్పాటు- చేస్తే అక్కడకు వెళ్తుంది.. తప్పేంటి?. సాయంత్రం ఐదు గంటలకు మొదలైతే 6.30 వరకు దాడి ఘటన కొనసాగింది. తిడుతూ.. కొడుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని వైఎస్ జగన్ ఫైర్ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వం, పోలీసులు తీరుపై జగన్ హాట్ కామెంట్స్ చేశారు. ఎపిలో రాజ్యాంగ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోచేతి నీళ్లు తాగే అధికారులను అవినీతిలో భాగం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. చంద్రబాబు మాట వినకుంటే తప్పుడు కేసులు పెట్టి పోలీస్ అధికారులను వేధిస్తున్నారని మండిపడ్డారు. తన మాట వినని పోలీస్ అధికారులు సస్పెండ్ చేయడం లేదా వీఆర్‌కు పంపించడం జరుగుతుందని జగన్ విమర్శలు గుప్పించారు. తాడిపత్రిలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తన సొంత ఇంటికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. హైకోర్టు ఆదేశాలున్నా.. పోలీసులు అడ్డుతగులుతున్న పరిస్థితి నెలకొందన్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిపై పచ్చ సైకోలు.. అదీ పోలీసుల సమక్షంలోనే దాడికి ప్రయత్నించారని, బీహార్‌లో ఉన్నామా ? ఆటవిక రాజ్యంలో ఉన్నామా ? చంద్రబాబు తనను తాను ప్రశ్నించుకోవాలి అని అన్నారు. చంద్రబాబు ఏం మంచి చేశారని జనం వస్తారు ? అని ప్రశ్నించారు. పాలకుల తప్పిదం వల్లే మామిడి రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. మామిడి రైతులకు తాను సంఘీభావం తెలపడం తప్పా ? అని అడిగారు. ఎల్లో పేపర్లు.. టిష్యూ పేపర్లకు కూడా తక్కువేనని ఎద్దేవా చేశారు. బంగారుపాళ్యంలోనూ కేసులు పెట్టి.. అరెస్టులు చేశారని అన్నారు. రాష్ట్రంలో దిగజారిపోయిన పరిస్థితులు ఉన్నాయని ధ్వజమెత్తారు. సినిమా డైలాగులు చెప్పినా.. పోస్టర్లు ప్రదర్శించినా కేసులేనన్నారు. సినిమా డైలాగులు చెబితే చంద్రబాబుకి వచ్చిన నష్టమేంటి ? అని ప్రశ్నించారు. బాలకృష్ణ, పవన్ సినిమల్లో ఇంతకంటే దారుణమైన డైలాగులే ఉంటున్నాయి.. మరి వాటి సంగతి ఏంటని ప్రశ్నించారు. చంద్రబాబు ప్రతీ ఆలోచనా కుట్రేనని ఆరోపించారు. రైతులకు తోడుగా నిలిస్తే తమపై కేసులు పెట్టారు అని చెప్పారు. తమ వాళ్లను తాము పరామర్శించినా కేసులు పెడుతున్నారు అని నిప్పులుచెరిగారు. కావాలనే తన సెక్యూరిటీని తగ్గించారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తన పర్యటనల్లోనూ ఉద్దేశపూర్వకంగానే ఉద్రిక్తతలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. తన పర్యటనలు అయ్యాక తప్పుడు కేసులు పెడుతున్నారు అని చెప్పారు. చంద్రబాబు ఆదేశాలతోనే పోలీసులు తమకు సహకరించలేదు అని జగన్ అన్నారు. రైతులు సమన్వయంతో ఉంటున్నారు కాబట్టే పరిస్థితి చేజారిపోవడంలేదు అని చెప్పారు. నిజంగా 50 వేలమంది 40 మంది మీద పడి ఉంటే పరిస్థితి ఏంటి ? అని అడిగారు. పోలీసులు ఉంటోంది తన పర్యటనల్లో భద్రత కలిపించేందుకు కాదు అని, తన కార్యక్రమానికి ఎవరూ రాకుండా ఉండేందుకు పోలీసులు.. ఇది ఆశ్చర్యం కలిగించే విషయం అని ఆరోపించారు. చంద్రబాబు ఈ విషయమై అడుగుతున్నా.. ప్రజాస్వామ్యంలో ఉన్నామా?.. ఇంకా ఎక్కడైనా ఉన్నామా అని జగన్ ప్రశ్నలు సంధించారు.

# నాడు మీరేం చేశారు?... చర్చకు సిద్ధమా?

### : జగన్ కు నాదెండ్ల మనోహర్ సవాల్

అమరావత్లి,**జూలై 16( రిపబ్లిక్ న్యూస్) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కానూరు సివిల్ సప్లై భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, జగన్ అవగాహన, బాధ్యత లేకుండా మాట్లాడుతూ అబద్ధాల ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. "రైతుల కోసం మీరు ఏం చేశారో చర్చకు సిద్ధమా?" అని ఆయన జగన్‌కు సవాల్ విసిరారు. మంత్రి మనోహర్ మాట్లాడుతూ, జగన్ ప్రజల తీర్పును అర్థం చేసుకోవాలని, ప్రజలు ఐదేళ్లకు ఒకసారి అధికారం ఇస్తారని జగన్ మరిచిపోయారా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో గుంతలు కూడా పూడ్చలేకపోయిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మద్యపాన నిషేధం, అమ్మ ఒడి వంటి హామీలను జగన్ ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. జగన్ పాలనలో రైతులకు రూ.1674 కోట్ల ధాన్యం బకాయిలు ఎగ్గొట్టారని, గోదావరి జిల్లాలో క్రాఫ్ హాలిడే ప్రకటించి రైతులకు నరకం చూపించారని మంత్రి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఖరీఫ్, రబీ సీజన్లలో రూ.12,857 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసిందని, ఇందులో రూ.12,000 కోట్లు 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. కొంత ఆలస్యంతో రూ.1,000 కోట్లు 40 రోజుల్లో జమ చేశామన్నారు. జగన్ ఈ విషయంలో అవగాహన పెంచుకోవాలని, గూగుల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమాచారం ద్వారా వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు.జగన్ బెంగళూరు నుంచి పనిచేస్తూ, నెలకు ఒకసారి రాష్ట్రానికి వచ్చి పర్యటనల పేరుతో అలజడి సృష్టిస్తున్నారని మంత్రి ఆరోపించారు.

# జగన్ క్వాష్ పిటిషన్‌పై విచారణ వాయిదా

### సింగయ్య మృతి కేసులో తమపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టివేయాలన్ పిటిషన్లు మరో రెండు వారాలకు విచారణను వాయిదా వేసిన హైకోర్టు

అమరావత్లి,**జూలై 16( రిపబ్లిక్ న్యూస్) :**

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై నిన్న హైకోర్టులో విచారణ జరిగింది. సింగయ్య మృతి కేసులో తమపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టివేయాలని వైఎస్ జగన్‌తో సహా పలువురు వైసీపీ నేతలు హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే.ఇప్పటికే ఈ కేసు దర్యాప్తుపై ఉన్నత న్యాయస్థానం స్టే విధించింది. నిన్నటి విచారణ సమయంలో వాదనలు వినిపించేందుకు సమయం కావాలని ప్రభుత్వం తరపు న్యాయవాది కోరడంతో విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది.

కాగా, వైఎస్ జగన్ పల్నాడు పర్యటనలో వైసీపీ కార్యకర్త సింగయ్య ప్రమాదవశాత్తు కారు కిందపడి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఈ ఘటనపై వైఎస్ జగన్‌తో పాటు కారు డ్రైవర్, పలువురు వైసీపీ నేతలను నిందితులుగా చేర్చి పోలీసులు కేసు నమోదు చేశారు.

# ప్రభుత్వానికి విపత్తుగా శాంతిభద్రతలు

హైదరాబాద్ల్,**జూలై 16( రిపబ్లిక్ న్యూస్) :**

మలక్ పేట్ లో సీపీఐ నేత చందునాయక్ ను దుండగులు తుపాకీతో కాల్చి చంపిన సంగతి తెలిసిందే. మరోవైపు మెదక్ జిల్లాలో కాంగ్రెస్ నేత, పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అనిల్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్ర యంత్రాంగం మొత్తం వ్యక్తిగత ప్రతీకార రాజకీయాల కోసం, రాజకీయ ప్రత్యర్థులను వేధించడం కోసం పని చేస్తే ఏం జరుగుతుందో చూస్తున్నామని కేటీఆర్ అన్నారు. రాష్ట్రానికి ఫుల్ టైమ్ హోంమంత్రి లేకపోతే ఏం జరుగుతుందో చూస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి, ఆయన సోదరులు రాష్ట్రాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని నడిపిస్తే ఏం జరుగుతుందో చూస్తున్నామని అన్నారు. ఎలాంటి అనుభవం, అవగాహన లేని వ్యక్తి సీఎం కుర్చీలో కూర్చుంటే ఏం జరుగుతుందో చూస్తున్నామని ఎద్దేవా చేశారు.

బీఆర్ఎస్ హయాంలో శాంతిభద్రతల పర్యవేక్షణలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా ఉండేదని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ హయాంలో 24 గంటల్లోనే ఇద్దరు రాజకీయ నాయకులు హత్యకు గురయ్యారని అన్నారు. క్షీణిస్తున్న శాంతిభద్రతలు, అభద్రతాభావం రేవంత్ ప్రభావానికి ఓ విపత్తుగా మారిందని చెప్పడానికి ఇది ఒక స్పష్టమైన ఉదాహరణ అని చెప్పారు.

# నిన్నటి తరం ఆయుధాలతో నేడు విజయం సాధించలేం..

### ఆపరేషన్ సిందూర్‌పై సీడీఎస్ చౌహాన్ సంచలన వ్యాఖ్యలు

ఆధునిక యుద్ధ సవాళ్లను ఎదుర్కోవడానికి సంప్రదాయ ఆయుధాలు సరిపోవని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. భారత సైన్యం అత్యాధునిక సాంకేతికత, ఆధునిక యుద్ధ వ్యూహాలను అవలంబించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఈ మేరకు గతంలో 'ఆపరేషన్ సిందూర్'ను ఉదహరిస్తూ ఆధునిక సాంకేతికత ప్రాముఖ్యతను వివరించారు.

మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన ఒక రక్షణ సదస్సులో అనిల్ చౌహాన్ మాట్లాడుతూ.. సైన్యం ఆధునీకరణపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. "ప్రస్తుత యుద్ధాలను గత కాలపు ఆయుధాలతో గెలవడం సాధ్యం కాదు. ఆధునిక యుద్ధం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్ టెక్నాలజీ, సైబర్ వార్‌ఫేర్, అధునాతన ఆయుధ వ్యవస్థలపై ఆధారపడి ఉంటుంది. ఆపరేషన్ సిందూర్ వంటి కార్యకలాపాలు ఈ వాస్తవాన్ని స్పష్టంగా చూపించాయి" అని ఆయన అన్నారు. ఈ ఆపరేషన్ విజయం ఆధునిక యుద్ధ పద్ధతులు, సాంకేతికత ప్రాముఖ్యతను రుజువు చేసిందని జనరల్ చౌహాన్ పేర్కొన్నారు.

ఆధునిక యుద్ధ సన్నాహాల్లో సైబర్ దాడులు, డ్రోన్ ఆధారిత దాడులు, ఇంటెలిజెన్స్ ఆధారిత కార్యకలాపాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని జనరల్ చౌహాన్ తెలిపారు. భారత సైన్యం ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి తన సామర్థ్యాలను నిరంతరం అప్‌గ్రేడ్ చేసుకోవాలని, అందుకు ప్రభుత్వం, రక్షణ పరిశోధన సంస్థల సహకారం అవసరమని పేర్కొన్నారు. "మన శత్రువులు నిరంతరం కొత్త సాంకేతికతలను అవలంబిస్తున్నారు. మనం కూడా వాటికి తగ్గట్టుగా ముందుకు సాగాలి. ఆపరేషన్ సిందూర్ లాంటి విజయాలు మన సామర్థ్యాన్ని చూపిస్తాయి. కానీ మనం ఇంకా చాలా ముందుకు వెళ్లాలి" అని ఆయన అన్నారు.భారత సైన్యం ఇటీవల డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్డీవో) సహకారంతో అత్యాధునిక డ్రోన్ టెక్నాలజీ, సైబర్ రక్షణ వ్యవస్థలను అభివృద్ధి చేస్తోంది. జనరల్ చౌహాన్ ఈ ప్రయత్నాలను ప్రశంసిస్తూనే, రక్షణ బడ్జెట్‌లో సాంకేతిక పరిజ్ఞానానికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

# 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన'కు మంత్రివర్గం ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

2025-26 నుంచి ఆరేళ్ల కాలానికి ఈ పథకం 100 జిల్లాలను కవర్ చేసేలా ప్రణాళిక రూపొందించారు.వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను పెంచడం, పంటల్లో వైవిధ్యీకరణ, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, పంట కోత తర్వాత గ్రామస్థాయిల్లో దిగుబడులను నిల్వ చేయడానికి గోదాముల సదుపాయం, నీటి పారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, రుణ లభ్యతను సులభతరం చేయడం వంటి లక్ష్యాలతో పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని రూపొందించారు. 11 శాఖల్లోని 36 పథకాలు, రాష్ట్రంలోని ఇతర పథకాలు, ప్రైవేటు రంగంతో స్థానిక భాగస్వామ్యం ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తారు.కేంద్ర మంత్రివర్గ సమావేశంలో మరికొన్ని నిర్ణయాలు కూడా తీసుకున్నారు. పునరుత్పాదక ఇంధన రంగంలో ఎన్టీపీసీకి రూ. 20 వేల కోట్ల పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అంతరిక్ష కేంద్రంలో 18 రోజులు గడిపి విజయవంతంగా భూమికి తిరిగి వచ్చిన శుభాంశు శుక్లాను అభినందిస్తూ తీర్మానం చేశారు.

# మా కూటమి గెలుస్తుంది..

### నేనే ముఖ్యమంత్రిని అని బీజేపీ చెప్పింది: పళనిస్వామి

**వచ్చే ఏడాది తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు**

**గెలిచిన కూటమికి తమ పార్టీయే నాయకత్వం వహిస్తుందన్న పళనిస్వామి**

**అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేయనున్న బీజేపీ, అన్నాడీఎంకే**



తమిళనాడులో వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ కూటమి విజయం సాధిస్తుందని, తానే ముఖ్యమంత్రి అవుతానని బీజేపీ స్పష్టం చేసిందని అన్నాడీఎంకే నాయకుడు, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామి అన్నారు.తమిళనాడులో 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్నందున బీజేపీకి అన్నాడీఎంకే ఒక షరతు విధించింది. ఎన్నికల్లో గెలిస్తే తమ పార్టీనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని బీజేపీకి స్పష్టం చేసింది.ఈ క్రమంలో పళనిస్వామి మాట్లాడుతూ, కూటమి గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కూటమికి తమ పార్టీనే నాయకత్వం వహిస్తుందని ఆయన అన్నారు. ఇది తన నిర్ణయమని కూడా పేర్కొన్నారు. తానే ముఖ్యమంత్రి అవుతానని బీజేపీ కూడా ప్రకటించిందని వెల్లడించారు. అంతకుమించి ఇంకేం కావాలని ఆయన ప్రశ్నించారు.2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో, 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, అన్నాడీఎంకే కలిసి పోటీ చేశాయి. అయితే జయలలితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అన్నామలై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటే తాము ఎన్డీయేలో ఉండబోమని 2023లో అన్నాడీఎంకే ప్రకటించింది. గత లోక్ సభ ఎన్నికల్లో వేర్వేరుగా పోటీ చేయడం వల్ల డీఎంకేకు లాభం చేకూరింది. ఇటీవల అన్నామలైని సారథ్య బాధ్యతల నుంచి తొలగించిన బీజేపీ, అన్నాడీఎంకేతో కలిసి వెళ్లాలని నిర్ణయించుకుంది.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



## వేంపెంట గ్రామంలో ఇంటింటికి సుపరిపాలన- సుపరిపాలనలో తొలి అడుగు అని ముందడుగు వేసిన టిడిపి నాయకులు



**పాములపాడు జులై 16 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో ఇంటింటికి సుపరిపాలన–సుపరిపాలనలో తొలిఅడుగు అని టిడిపి నాయకులు గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, లక్ష్మీకాంతరెడ్డి, కంభం.మోహన్ గౌడ్, గంటా.రమేష్, ఆదిరెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, బాలస్వామి, శంకరాములు నాయక్, దరగయ్య, చాకలి. వెంకటసుబ్బయ్య, చంద్ర గౌడ్, మల్లేష్ నాయుడు, రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య, గంటా.మధు సుధాకర్ లు ముందడుగు వేశారు. ఈ సందర్భంగా నాయకులు కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ఇంటింటికీ తిరిగి, ప్రజలకు కరపత్రాలు ఇచ్చి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గడిచిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ పథకాలన్నీ ప్రజలకు అందాయా, లేదా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. రానున్న కాలంలో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకి అన్నదాత సుఖీభవ అమలు చేయబోయే సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేంపెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మధ్యవర్తిత్వంపై వన్‌కే ర్యాలీ

### :-కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి




**కర్నూలు, ప్రతినిధి జూలై 16(రిపబ్లిక్ న్యూస్)** మధ్యవర్తిత్వంపై అవగాహన పెంపొందించేందుకు సుప్రీంకోర్టు మధ్యవర్తిత్వ విభాగం సూచనల మేరకు బుధవారం కర్నూలులో భారీగా వన్‌కే ర్యాలీ నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి, జిల్లా న్యాయ సేవా సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి దివాకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరినాథ్ చౌదరి లు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కోర్టు ప్రాంగణం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ, మున్సిఫ్ కోర్ట్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా కొండారెడ్డి బురుజు వరకు సాగింది. అనంతరం జడ్జి గారు మాట్లాడుతూ%@% “కేసులు తక్షణమే పరిష్కరించుకునే మార్గం మధ్యవర్తిత్వమే. దీని వలన ప్రజలకు న్యాయం వేగంగా లభిస్తుంది,” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ వెంకట హరినాథ్, అదనపు జిల్లా జడ్జిలు, సీనియర్, జూనియర్ సివిల్ జడ్జిలు, బార్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, మీడియేషన్ న్యాయవాదులు నాగశేషయ్య, యూ.వి.లక్ష్మి, ఉమాదేవి, ఆశబాయి తదితరులు పాల్గొన్నారు. ప్యారాలీగల్ వాలంటీర్లు, ట్రైనీ న్యాయవాదులు, పోలీసులు సైతం పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. “మధ్యవర్తిత్వం ద్వారా ప్రజలు కోర్టులో సంవత్సరాలు లాగిన కేసులను నెలల వ్యవధిలోనే పరిష్కరించుకోవచ్చు,” అని అధికారులు సూచించారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ భద్రత

### -జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 16):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు ( జూలై 17 గురువారం) నంద్యాల జిల్లా మల్యాల వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ నుండి నీటిని విడుదల చేసే కార్యక్రమంలో భాగంగా కర్నూలు ఓర్వకల్లు విమానాశ్రయం చేరుకోనున్న సంధర్భంగా కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు బుధవారం ఎయిర్పోర్టులో భద్రతా ఏర్పాట్ల ను పరిశీలించారు. ఈ సంధర్భంగా పోలీసు బందోబస్తు, తదితర ఏర్పాట్ల పై సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ప్రోటో కాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎయిర్పోర్టులో ప్రవేశ, నిష్క్రమణల దగ్గర బందోబస్తు విధులు నిర్వహించే పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు డిఎస్పీ జె బాబు ప్రసాద్, భాస్కర్ రావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజమూర్తి, కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబు నాయుడు,సిఐలు మహేశ్వర రెడ్డి, యస్వంత్, ఓర్వకల్లు ఎస్సై సునీల్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎల్లప్ప




**కర్నూల్ ప్రతినిధి జులై 15 (రిపబ్లిక్ న్యూస్)**



జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం కార్యాలయం నందు జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎల్లప్ప అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది . ఈ సమావేశం నందు జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘానికి నూతన కార్యవర్గాన్ని ఏక్రివంగా ఎన్నుకోవడం జరిగింది అని జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం ప్రస్తుత అధ్యక్షులు ఎల్లప్ప తెలిపారు. అనేక సంవత్సరాలుగా ప్రధాన కార్యదర్శిగా అధ్యక్షులుగా ఒకే వ్యక్తి ఉండడం మంచిది కాదని అందుకే నూతన కార్యవర్గం తప్పనిసరి ఎన్నుకోవాలని ఎల్లప్ప పిలుపు మేరకు అధ్యక్షులుగా బి సురేష్ నాయుడు ఉపాధ్యక్షులుగా పద్మావతి రామదాసు ప్రధాన కార్యదర్శిగా ఆర్కే వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శులుగా పుల్లన్న, రాజు, కోశాధికారిగా హుస్సేన్ మియా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సురేష్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ వెంకటస్వామి, పెద్దరాజు ,ఎస్ రాజు, లక్ష్మన్నలు ను ఈ సమావేశం నందు విభిన్న ప్రతిభావంతులందరూ కలిసి ఏగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లాలోని విభిన్న ప్రతిభవంతుల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం సర్వశక్తుల కృషి చేస్తామని విభిన్న ప్రతిభావంతులు ఏ సమస్య వచ్చినా జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘ కార్యాలయాన్ని ఎప్పుడైనా సంప్రదించొచ్చని మీ సమస్యలు ఎక్కడున్నా మేము మీ వెన్న అంటూ ఉండి పరిష్కరించడానికి కృషి చేస్తామని పిలుపునిచ్చారు.

## పుర మిత్ర యాప్ ద్వారా సమస్యలు తెలియజేయండి.

### -రాష్ట్ర మంత్రి టీజీ భరత్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 16)**
కర్నూలు నగర ప్రజలు తమ సమస్యలను తెలిపేందుకు పుర మిత్ర యాప్ ను ఉపయోగించుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ కోరారు. పుర మిత్ర యాప్ ద్వారా సమస్యలను ఫోటో తీసి పోస్ట్ చేయాలని.. తద్వారా అధికారులు స్పందించి వెంటనే పరిష్కరిస్తారని చెప్పారు. వార్డుల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా యాప్ లో ఉన్న విధంగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. పురపాలక శాఖ పురమిత్ర యాప్ ను ప్రజలందరికీ అందుబాటులోకి తెచ్చిందనీ, ఈ యాప్ డౌన్ లోడ్ చేసుకుని స్మార్ట్ ఫోన్ తో అక్కడి సమస్య తీవ్రత తెలిసేలా ఫోటోలు తీసి అప్లోడ్ చేస్తే సిబ్బంది 24 గంటల వ్యవధిలో సమస్యను పరిశీలించేందుకు వస్తారన్నారు. తర్వాత పరిష్కరించేందుకు కృషి చేస్తారని చెప్పారు. ప్రజలు సమస్యను తెలిపేందుకు అధికారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని.. పారిశుద్ధ్యం, నీటి సరఫరా, వీధిదీపాలు, ఇతర సమస్యలను ఈ యాప్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లొచ్చన్నారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి టీజీ భరత్ తెలిపారు.

## మాతృత్వం చాటుకున్న మమతల తల్లి

### మదర్స్ మిల్క్ బ్యాంక్ కు 9 లీటర్ల పాలు ఇచ్చిన ఓ తల్లి
### మానవత్వానికి నిలువెత్తు రూపమంటూ ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత ప్రశంస




**అనంతపురం, వైద్యం, జులై 16 ( రిపబ్లిక్ న్యూస్ ) :** తల్లిపాలు అందక అప్పుడే పుట్టిన ఎందరో నవజాత శిశువులు కన్నుమూస్తున్న నేపథ్యంలో నగరంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో ఏర్పాటు చేసిన మదర్స్ మిల్క్ బ్యాంక్ ఆయువు పోస్తోంది. తల్లి పాలు లేని, నెలలు నిండకనే పుట్టిన నవజాత శిశు వులకు పాలు ఇచ్చేందుకు ఎందరో తల్లులు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారు. తాజాగా బెంగళూరులో నివాసముంటున్న దర్శి లిఖిత(ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా మేనేజర్) ఇటీవల కాన్పు అయ్యారు. ఆమె తన బిడ్డకు పాలిచ్చిన తరువాత మిగులు పాలను పాలు లేని బిడ్డలకు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. సేకరించిన పాలను ఇంట్లోనే డీ ఫ్రిజ్ లో భద్రపరిస్తూ వచ్చారు. ఆ తరువాత విషయాన్ని అనంతపురం జీజీహెచ్ లో పని చేసే తన అక్క అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీలేఖ(గైనకాలజిస్ట్ విభాగం)తో మాట్లాడారు. ఆమె సూచనలతో అనంతలో కొత్తగా ఏర్పాటు చేసిన మిల్క్ బ్యాంక్, ఇక్కడి ఆస్పత్రికి వచ్చే నవజాత శిశువుల గురించి వివరించి, వారికి పాల అవసరాన్ని వివరించారు. అందుకు లిఖిత వెంటనే స్పందించారు. విషయాన్ని అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జుల హేమలతో చర్చించారు. తమ అభిమతాన్ని వివరించారు. ఆ మాతృమూర్తిని ఆహ్వానించారు. భద్రపరచిన పాలను అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ కు బుధవారం తీసుకొచ్చి దానం చేశారు. అందుకు ఆ తల్లి, ఆమె అక్క ను డాక్టర్ హేమలత అభినందించారు.

**మమతల తల్లికి పుట్టింటి సారేతో సత్కారం**

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా తొమ్మిది లీటర్ల పాలను మదర్స్ మిల్క్ బ్యాంక్ కు అందించిన లిఖితను మమతల తల్లిగా ఆర్.ఎం.ఓ గుజ్జుల హేమలత అభివర్ణించారు. ఒక బిడ్డ ఆకలి .. తల్లికి తప్ప మరెవరికీ తెలియదని పేర్కొన్నారు. కొద్ది రోజులుగా సేకరించి భద్రపరచిన పాలను తమ మిల్క్ బ్యాంక్ కు అందజేసిన లిఖితకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేమని పేర్కొన్నారు. గొప్ప మానవత్వం కలిగి ఉన్న లిఖితకు తమ వంతుగా పుట్టింటి సారే తరహాలో ఆమెకు చీర, సారేతో సత్కరించారు. కార్యక్రమంలో న్యూట్రిషనిస్ట్ సాయిపల్లవి, స్టాఫ్ నర్స్ రమాదేవి, సెక్యూరిటీ గార్డ్ జుబేదా, సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూలుకు ‘న్యూ లుక్’ తేవాలి

### మున్సిపల్ అధికారుల సమీక్షలో మంత్రి టీజీ భరత్ -ఆగస్టు ఆఖరు నాటికి పార్కులను తీర్చిదిద్దాలి
### రహదారులపై ఎక్కడా గుంతలు కనిపించకూడదు -ప్రగతి పనులు పూర్తి చేయడంలో జాప్యం తగదు

**కర్నూలు, ప్రతినిధి జులై 16 న్యూస్**
నగరాన్ని ఆధునిక హంగులతో తీర్చిదిద్ది ‘న్యూ లుక్’ తేవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో మున్సిపల్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. నూతన కమిషనర్ పి.విశ్వనాథపై ఉన్నతాధికారుల్లో మంచి అభిప్రాయం ఉందని, పనితీరు బాగుంటుందని మంత్రి కితాబిచ్చారు. విశాఖపట్నం తరహాలో నగరాన్ని తీర్చిదిద్దేందుకు కలిసికట్టుగా పనిచేయాలని మంత్రి సూచించారు. తమ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం పూర్తి అయిందని, ఇక మిగిలిన మూడున్నరేళ్ళలో, అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో ఎట్టిపరిస్థితుల్లోనూ కాలయాపన చేయొద్దని స్పష్టం చేశారు. పనులకు భూమిపూజ చేసిన తర్వాత నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల పురోగతిపై మంత్రి ఆరా తీశారు.

**పనుల్లో నాణ్యత ఉండాల్సిందే..**

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా



పాటించాల్సిందేనని, పనులు పటిష్టంగా ఉండేందుకు ఇంకా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనులను చేపట్టకుండా జాప్యం చేస్తున్న గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజ్ విహార్ సమీపంలోని ఎల్లమ్మ గుడి నుండి జమ్మి చెట్టు వరకు హంద్రీ నది ఒడ్డున నిర్మిస్తున్న రహదారి పనులను వేగవంతం చేయాలని, బండ్ మరింత పటిష్టంగా ఉండేందుకు జలవనరుల శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రుసుముల మొండి బకాయిల వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని పేర్కొన్నారు. శిథిలావస్థకు చేరిన నీటి ట్యాంకుల నాణ్యత సామర్థ్యాన్ని పరిశీలించాలని సూచించారు. పార్కుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని, ఆగస్టు ఆఖరు నాటికి పార్కుల్లో మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారులపై ఎక్కడా గుంతలు కనబడకుండా ఎప్పటికప్పుడు పూడ్చడానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వెండర్ జోన్లను సైతం ఆలస్యం చేయకుండా త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. మరుగుదొడ్ల నిర్వహణ మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ లీల ప్రసాద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, సూపరింటెండెంట్లు సుబ్బన్న, స్వర్ణలత, మంజూర్ బాష, కార్పొరేటర్ పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ పనులను వేగవంతం చేయాలి



### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,వి. ఐఎఎస్



**అనంతపురం, కలెక్టరేట్ ,జూలై 16 ( రిపబ్లిక్ న్యూస్ )**
రెవెన్యూ పెండింగ్ పనుల పై ప్రత్యేక దృష్టిని సారించి పూర్తిస్థాయిలో ఆయా పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి. ఐఎఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ సెక్టార్ పై డిఆర్ఓ మలోలా తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా రిజిస్ట్రార్, డీఎస్ఓ, తాసిల్దార్ లో సిఎస్డిటిలు, నియోజకవర్గ మండల సర్వేయర్లు తదితరులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఏపీ సేవలు, పౌరసరఫరా, రీ సర్వే, ఏపీఐఐసీ ఎంఎస్ ఎం ఈ, ఎనర్జీ తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే మండల తాసిల్దార్ లు పిజిఆర్ఎస్ అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. చాలామంది తాసిల్దారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యల పరిష్కారానికి మార్గాలు చూపవలసి ఉందని ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని గడువు లోపు అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. రీ సర్వే పనులను నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాలన్నారు. వెబ్ లాండింగ్ ప్రక్రియను ఆర్డీవోలు స్వయంగా పర్యవేక్షించాలని, రీ సర్వే పూర్తయిన గ్రామాలకు సంబంధించి ఆర్ఓఆర్ పనులను నివేదించాలని, పౌర సరఫరాలకు సంబంధించి వృద్ధులు వికలాంగులకు నెలాఖరులోపు ఇంటింటి రేషన్ పంపిణీ కచ్చితంగా జరగాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆర్డీవోలు, తాసిల్దార్ లు ,సీఎస్డిటిలు ఎఫ్. పి షాపును తనిఖీ చేయాలని అలాగే ఎమ్మెల్వో పాయింట్ల పర్యవేక్షణ జరగాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఎస్ఓ నారాయణ, ఎస్.ఈ. ఏపీ ఎస్పీడీసీఎల్ శేషాద్రి శేఖర్, ఏపీఐఐసీ మేనేజర్ సాగర్ ఎస్డిసి తిప్పేనాయక్ కలెక్టరేట్ సూపర్డెంట్లు యోగేశ్వరిదేవి, రియాజుద్దీన్ పిజిఆర్ఎస్ తాసిల్దార్ వాణిశ్రీ,

## మహిళా ప్రజా ప్రతినిధి పై దాడి జరగడం దురదృష్టకరం

### జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయగిరిజమ్మ

**అనంతపురము, క్రైమ్, జులై 16 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర మీటింగ్ కో-ఆర్డినేటర్ తలసిల రఘురాం ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక మీద ఇటీవల కూటమి నాయకులు చేసిన దాడిని జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయగిరిజన్మ ఖండించారు. కృష్ణా జిల్లా పెడన మండలములోని హారిక స్వగ్రామమైన కూడూరు గ్రామంలో నిర్వహించిన సంఘీభావ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొని, హారిక దంపతులను పరామర్శించి వారికి సంఘీభావం తెలియజేశారు. రాష్ట్ర జడ్పీ చైర్ పర్సన్ లు అందరూ వారికి అండగా ఉంటామని, అధైర్య పడవద్దని తెలియజేశారు. అనంతరం



చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మీడియాతో మాట్లాడుతూ ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందన్నారు. అనంతరం బీసీ వర్గానికి చెందిన మహిళా ప్రజా ప్రతినిధి పై దాడి జరగడం చాలా దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధి విషయంలోనే ఇలా ఉంటే, రాష్ట్రంలో సామాన్య మహిళలు, వారి రక్షణ ఏవిధంగా



ఉందో మనకు అర్థం అవుతుందని తెలియజేశారు. దీనికి కూటమి ప్రభుత్వం పూర్తి భాద్యత వహించి, దాడికి కారకులైన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సంఘీభావ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జడ్పీ చైర్ పర్సన్లు, వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల చదువులు ఆగకుడదు

**రూ.15 వేలు తల్లి ఖాతాలో తల్లికి వందనం**

**లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం**

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి**







**శ్రీ సత్య సాయి, ప్రతినిధి, జులై 16 ( రిపబ్లిక్ న్యూస్ ) :** పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు మండలం బైరాపురం పంచాయతీలో బుధవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ... పేద విద్యార్థుల చదువులు మధ్యలో ఆగకూడదనే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థినుల తల్లి ఖాతాలో రూ .15 వేలు జమ చేస్తున్నారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ వాటి అమలు తీరును తెలుసుకునేందుకే స్థానిక ఎమ్మెల్యేలు ప్రజల వద్దకు రావడం జరిగిందని తెలిపారు. అర్హులై ఉండి ఇంకా సంక్షేమ పథకాలు రాని లబ్ధిదారులు ఉంటే వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా అక్కడికక్కడే అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. స్థానికంగా ప్రజలకు త్రాగునీరు ,విద్యుత్ ,సిసి రోడ్లు,రైతులకు రెవిన్యూ సమస్యలు , ప్రజలకు సంబంధించిన ఇతర సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

**కూటమి ప్రభుత్వం 20 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు**

జగన్ ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో పూర్తిగా అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో పరిశ్రమలు ఈ రాష్ట్రం నుంచి ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఇప్పుడిప్పుడే ఏపీలో ఎన్నో పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వస్తున్నాయని తెలిపారు. ఈ ఐదేళ్లలో పరిశ్రమలు ఏర్పాటు చేసి సుమారు 20 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇప్పటికే సత్య సాయి జిల్లాలో కియా లాంటి అంతర్జాతీయ పరిశ్రమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏర్పాటు కావడం అభినందనీయమని అన్నారు. ఈ ప్రాంతానికి మరి కొన్ని పరిశ్రమలు ఏర్పాటుకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సాధించారని పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ మంత్రి టీజీ భరత్ దృష్టికి ప్రత్యేకంగా తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వారు కూడా సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్ర వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బైరాపురం పంచాయతీలో సాయి నగర్ కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చూడాలని ఆ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యేలు కోరారు. అనంతరం నివాస ప్రాంతాలపై 33 కెవి విద్యుత్ లైను ఉండడంవల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని వెంటనే వీటిని నివాసం లేని చోట ఏర్పాటు చేయాలని ప్రజలు ఎమ్మెల్యేని కోరారు. ప్రజలు అడిగిన ఈ సమస్యపై ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి వెంటనే స్పందించి విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్ తో సంబంధిత సమస్యను ఫోన్ ద్వారా వెల్లడించారు .ఆ కాలనీలో ఇళ్లపై వెళ్లిన 33 కెవి విద్యుత్ లైన్ ను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. కాలనీలో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలని కోరారు. దశలవారీగా సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం బండ్లపల్లి, కమ్మవారిపల్లిలో జరిగిన జాతర కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో బైరాపురం సర్పంచ్ రవి, శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ వాణి శ్రీనివాస్, రామకృష్ణ, వలిపీ శ్రీనివాసులు,సుధాకర్ ,సురేష్,మాజీ సర్పంచ్ కిష్టప్ప ,మాజీ సర్పంచ్ శివప్రసాద్ , లోకనాథ నాయుడు ,శంకరప్ప ఒబిరెడ్డి లక్ష్మీనారాయణ శంకరప్ప, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా జర్నలిస్టుహెల్త్ స్కీమ్ పొడిగింపు

**జీవో ఎం.ఎస్ నెం. 77 విడుదల**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి ఐ.ఎ.ఎస్**



**అనంతపురము, కలెక్టరేట్ జూలై 16 (రిపబ్లిక్ న్యూస్ ):** వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంగళవారం జీవో యం.యస్ నెం. 77 ను జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకులు హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారని, కావున జిల్లాలోని అక్రిడిటేషన్లు కలిగి ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ పథకం ప్రీమియం క్రింద రూ. 1250/- www.cfms.ap.gov.in వెబ్ సైట్ ద్వారా ఈ క్రింద తెలిపిన పద్దుకు చెల్లించి లబ్ధి పొందవలసినదిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి ఐ.ఎ.ఎస్ తెలిపారు.

**Head of Account : 8342-00-120-01-03-001-001, DDO Code: 2703 0802 003**

ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజినల్ చలానా, రెన్యూవల్ చేయించుకున్న అక్రిడిటేషన్ కార్డు జిరాక్స్, పాత హెల్త్ కార్డ్ జిరాక్స్ కాపీలను నగరంలోని కృషి భవన్, రైతు బజార్ సమీపంలోని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి వారి కార్యాలయంలో పనివేళలలో అందజేయాల్సిందిగా వారు తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం ప్రీమియం రూ. 2,500 కాగా ఇందులో జర్నలిస్టు వాటా రూ. 1,250, ప్రభుత్వం వాటా రూ. 1,250 అన్నారు. జర్నలిస్టు, భార్య/భర్త, పిల్లలు, జర్నలిస్టుపై ఆధారపడిన తల్లిదండ్రులకు ఈ స్కీమ్ వర్తిస్తుందన్నారు. ఈ స్కీమ్ లో భాగంగా ప్రభుత్వం కార్పస్ ఫండ్ ను నిర్వహిస్తూ జర్నలిస్టుల వైద్య ఖర్చులను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు విధి విధానాలను అనుసరించి చెల్లిస్తుందన్నారు. జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ. 2 లక్షల వరకు విలువ చేసే వైద్య సేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈ హెచ్ ఎస్) తరహాలో నగదు రహితంగా వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్య సేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అదే విధంగా నిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత అవుట్ పేషెంట్ సేవలు కూడా పొందవచ్చని తెలిపారు. అక్రిడిటేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# పీ4 లక్ష్యాలను చేరుకోవాలి

- మంచి ఫలితాలు రావాలంటే అధికారులు శ్రద్ధ పెట్టి పని చేయాలి
- వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- స్టేట్ ప్లానింగ్ శాఖ సమగ్ర టీం ద్వారా పీ4 కార్యక్రమంపై అవగాహన



**అనంతపురం, కలెక్టరేట్ జులై 16 ( రిపబ్లిక్ న్యూస్ )** పీ4 కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను చేరుకోవాలని, ఇందులో మంచి ఫలితాలు రావాలంటే అధికారులు శ్రద్ధ పెట్టి మనసుతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జీరో పావర్టీ పీ4 (ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజలు, భాగస్వామ్యం. పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) కార్యక్రమంపై ఆయా శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ ప్లానింగ్ శాఖ సమగ్ర టీం అధికారి సాయి సాత్విక్ పీ4 కార్యక్రమం, మార్గదర్శకుల రిజిస్ట్రేషన్, తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి, ఇందులో నెలకొన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జీరో పావర్టీ పీ4 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక ప్రామాణికమైన డ్రైవ్ లాగా చేపడుతున్నారని, ఒక వేదిక ఏర్పాటుచేసి ఈ కార్యక్రమాన్ని చేయమని చెప్పారని, ఇందులో మంచి ఫలితాలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమం కింద జిల్లా వ్యాప్తంగా 68,381 మంది బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, ఇందులో దాతలకు (మార్గదర్శకులకు) ఇప్పటివరకు 18,396 మందిని దత్తత ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా 49,985 మంది బంగారు కుటుంబాలను దత్తత ఇవ్వాల్సి ఉందని, ఇందుకోసం మార్గదర్శకులను వేగంగా గుర్తించాలన్నారు. పీ4 కార్యక్రమం కింద మార్గదర్శకులు ఏం చేయాలి, ఈ కార్యక్రమం ఉద్దేశం ఏమిటి అనేదానిపై అవగాహన కల్పించాలన్నారు. ఏ బంగారు కుటుంబాన్ని ఏ మార్గదర్శకునికి దత్తత ఇవ్వాలి అనేది చాలా ముఖ్యమైనదన్నారు. మార్గదర్శకులకు వారి దగ్గర్లో ఉన్న బంగారు కుటుంబాలని దత్తత ఇవ్వాలని, దీని ద్వారా బంగారు కుటుంబాలకు మంచి జరుగుతుందన్నారు. బంగారు కుటుంబాల గురించి మార్గదర్శకులకు పూర్తిస్థాయిలో వివరాలు తెలియజేయాలని, బంగారు కుటుంబాల కష్టాలు, వారికి కావలసినది కనిపెట్టి దాని తొలిగించే కార్యక్రమం మార్గదర్శకుల ద్వారా చేయించాలన్నారు. పీ4 కార్యక్రమం పాలసీని చివరిమనిషి దాకా తీసుకెళ్లాలని, బంగారు కుటుంబాలకు, మార్గదర్శకులకు సమాచారం పక్కాగా ఉంటేనే ఈ కార్యక్రమం ఉద్దేశం నెరవేరుతుందని, ఇందుకనుగుణంగా క్షేత్రస్థాయి అధికారులు పనిచేయాలన్నారు. జిల్లాలో తాడిపత్రి రూరల్, ఎల్లనూరు, బొమ్మనహాళ్, కళ్యాణదుర్గం, విడపనకల్లు, తదితర కొన్ని మండలాలు మార్గదర్శకుల గుర్తింపులో చాలా వెనుకబడి ఉన్నాయని, వెంటనే ప్రత్యేక దృష్టి సారించి మార్గదర్శకులను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత ఇచ్చే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ ఆశోక్ కుమార్, ఆర్డీఓ కేశవనాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పే నాయక్, రామ్మోహన్, మల్లికార్జునుడు, డిపిఓ నాగరాజునాయుడు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.ం

# జిల్లా పోలీస్ అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశం

**జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్**











**అనంతపురం, క్రైమ్, జులై 16 ( రిపబ్లిక్ న్యూస్ ) :** నగరంలో జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో పోలీసు కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పోలీసు అధికారులతో బుధవారం అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, ఆస్తి సంబంధిత నేరాలు, ఇతర కేసుల నమోదు, చేధనల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి, సీడీ ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండీ ఇచ్చే ఆదేశాలు, కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలని ఆయా పోలీసు అధికారులు గ్రామాల సందర్శన తప్పనిసరిగా చేయాలన్నారు. ప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహాయకారిగా మెలిగినప్పుడే పోలీసులు పట్ల సదాభిప్రాయం ఏర్పడి విశ్వాసం పెరుగుతుందన్నారు. సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించి, ప్రజాజీవన విధానంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడం పోలీసుల భాధ్యతని తెలియజేశారు. అనంతరం పోలీసులు విధినిర్వహణలో నిర్వాహకులకు సూచనలు చేసి రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా కృషి చేయాలన్నారు. ఇతర ప్రభుత్వ విభాగాలతో కలసి బ్లాక్ స్పాట్స్ సందర్శించి తగు చర్యలు చేపట్టి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

రాంగ్ రూట్ లో వచ్చు వాహనాలపై, ఓవర్ లోడ్, ట్రిపుల్ రైడ్, హెల్మెట్ లేకుండా, రోడ్డు నిబంధనలు పాటించని వాహనదారులపై ఈ చలాన ద్వారా ఫైన్లు విధించాలని ఆదేశాలు జారీ చేశారు. ఫాస్ట్ ట్రాక్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి నిందితులకు శిక్ష పడేలా చూడాలని సూచనలు చేశారు. కేసుల ఛేదింపునకు, పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు , మెళకువలను అధికారులకు దిశా నిర్దేశాలు చేశారు. అనంతరం గంజాయి, మట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణా, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయాలని,ఫ్యాక్షన్ ప్రభావిత, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ పెంచాలని,తద్వారా నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలు సులువవుతాయన్నారు. సైబర్ నేరాలు , మాదక ద్రవ్యాల అనర్థాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, బాల్య వివాహాలు, గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్, తదితర అంశాలపై అవగాహ కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు.

**జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్ సమీక్ష అంశాలు**

జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ ,నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పోక్సో , రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సి ఆర్ . పి.సి కేసులు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ ఎన్ బి డబ్ల్యు ఎస్, ఎన్ డి పి ఎస్ , కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్ష నిర్వహించారు.

**ప్రతిభకు ప్రోత్సాహం**

కీలక కేసులు త్వరితగతిన ఛేదించడం, నిందితులను సత్వరమే అరెస్ట్ చేయడం, దర్యాప్తు సకాలంలో నాణ్యతగా పూర్తీ చేయడం, పెండింగులో ఉన్న కేసులను తగ్గించడం వంటి తదితర విధులలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీఅభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు.

సమీక్షా సమావేశంలో తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, రవిబాబు, ఏ.శ్రీనివాస్, మహబూబ్ బాషా, నీలకంఠేశ్వర్ రెడ్డి, సి.ఐ లు, ఆర్ ఐ లు, ఎస్ ఐ లు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాతృ మరణాలు జరగకూడదు

**డా.ఈ బి .దేవి డి యం హెచ్ ఓ**






**అనంతపురం, వైద్యం, జులై 16 (రిపబ్లిక్ న్యూస్ ):** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ .బి దేవి అధ్యక్షతన జూన్ మాసంలో జిల్లాలో జరిగిన శిశు మరణాలు,మాతృమరణములు జరగడానికి గల కారణాలను ఆ ప్రాంత డాక్టర్స్, సిబ్బందితో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ ...మాతృమరణాలు, శిశుమరణాలు నివారించాలని,గ్రామీణ ప్రాంతాలలో మూఢనమ్మకాల వల్ల గర్భిణిలకు, పురిటిపిల్లలకు నాటు వైద్యం కానీ,తంత్ర వైద్యం కానీ చేయడం మంచిది కాదని ఆయా కుటుంబ సభ్యులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు, వైద్య పరంగా ఎంతో అభివృద్ధి చెందిన ఈ రోజులలో కూడా మూఢనమ్మకాలు పాటించడం తగదన్నారు. వారిని చైతన్య పరచడం మన భాద్యతన్నారు. ముఖ్యంగా శిశు మరణం కానీ మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనాయని తెలుసుకోవాలన్నారు. మరణానికి గల కారణాలు తెలుసుకొని మరో సారి అలాంటి కారణంతో ఇంకో మరణం జరగకుండా డాక్టర్స్, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా అత్యంత జాగ్రత్తగా ఆరు వారాల నుండి ఆరు నెలలు పాటు తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. మాతృ మరణాలను నివారించడానికి వైద్య శాఖ లో ఉన్న సూపర్ వైజరి సిబ్బంది తగిన చర్యలు తీసుకోవా లన్నారు. భవిష్యత్ లో మాతృ మరణాలు జరిగిన చోట తానే స్వయంగా వచ్చి విచారణ చేపడతానని తెలిపారు . ఐ సి డి యస్. ప్రాజెక్టు వారు గర్భిణీ స్త్రీ లకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి రక్త హీనతతో బాధ పడకుండా చూడాలని ఆదేసించారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారలు లోపు రిజిస్ట్రార్ చేసుకొని,ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు, వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని, ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. రక్త హీనత వున్నా,గుండె సంబంధిత సమస్యలు వున్నా,తక్కువ ఎత్తు తల్లి గర్భం లో ఉమ్మనీరు తక్కవ వున్నా,బిడ్డ పెరుగుదల లేకపోయినా, హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు .ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్,వైద్య సిబ్బందికి గర్భిణీ స్త్రీలకు తల్లి, బిడ్డ కు సంబందించిన ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని ఆదేశించారు . ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ పాల్ రవికుమార్ మాట్లాడుతూ శిశు మరణాలవిషయంలో కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలన్న ఏ శిశువు అయిన, నెలలు నిండక పుట్టిన, లేదా తక్కువ బరువుతో పుట్టిన,శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది పడుతున్నా , యన్ ఆర్ సి లో చేర్పించి పిల్లల ఆరోగ్యం కాపాడాలన్నారు. మాల్ న్యూట్రిషన్ వల్ల ఏ శిశువు మరణించ కూడదన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు. బుడ్డి పాలు తాగించడం మంచిది కాదన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. యుగంధర్, డా. మధుసూదన్, మత్తు మందు నిపుణులు,డా. ప్రణీత్ చిన్నపిల్లల నిపుణులు,డా. ఇందిరా ప్రియదర్శిని,స్త్రీ వైద్య నిపుణులు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు రాణి ఎస్తేరి ,ప్రమీలాదేవి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# బాలింతలకు పౌష్టికాహారం అందజేత

**చైర్పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి**



**అనంతపురం, కల్చరల్, జులై 16 (రిపబ్లిక్ న్యూస్ ) :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలింతలకు చైర్పర్సన్ డాక్టర్ ఎస్. నిర్మలమురళి ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్. హేమలత చేతుల మీదుగా పౌష్టికాహారాన్ని అందజేశారు. బుధవారం ట్రస్ట్ సభ్యులు ప్రవాస భారతీయులు కల్లమడి రవీంద్రనాథ్ సతీమణి రమాదేవి వారి మనమరాలు చిరంజీవి ఆశ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమమునకు సహకరించారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అనంత మిల్క్ బ్యాంక్ వారికి డ్రై ఫ్రూట్స్ 150 ప్యాకెట్లు అందించారన్నారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ ... బాలింతలకు సరైన ఆహారం అందించడం ద్వారా వారి శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయన్నారు. అందువల్ల వారు శారీరకంగా దృఢంగా ఉంటారని,పిల్లలను జాగ్రత్తగా చూసుకోవడానికి అవసరమైన శక్తిని పొందుతారన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం వలన బాలింతలకు ఆరోగ్యపరంగా, అనుకూలంగా ఉంటుందన్నారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. బాలింతలు పాలు ఇచ్చే సమయంలో, వారికి అధిక పోషకాహారం ఎంతో అవసరనన్నారు. ఎందుకంటే, తల్లి పాల నుండి శిశువుకు అవసరమైన పోషకాలు అందుతాయని తెలియజేశారు.

చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని నిరాశ్రయులు నిస్సహాయుల కోసం పుట్టినిల్లు ఆశ్రమాన్ని నిర్మించి ఆసరా కల్పిస్తున్నామన్నారు. వీలున్న ప్రతి ఒక్కరూ పేదలకు ఏదో ఒక రూపంలో సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శోభ, సాయి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట ఎర్రకాలువ కట్టను పరిశీలించిన

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 16(రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట మండలం, షేర్ మహమ్మద్ పేట చెరువు నుండి జగ్గయ్యపేట పట్టణంలోని ఊర చెరువునకు సాగునీరు చేరే ప్రధాన మార్గం ఎర్రకాలువ. అయితే, ఈ కాలువ మధ్యమధ్యలో పూడికలు పడటంతో సాగునీరు రాక రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను తీర్చేందుకు రైతుల కష్టాలను తక్షణమే పరిష్కరించేందుకు, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఈరోజు ఉదయం 7 గంటలకు జగ్గయ్యపేట పట్టణం లోని శాంతినగర్ వద్ద బుడపర్తి వాగును, ఎర్రకాలువ కట్టను పరిశీలించారు. ఈ పరిశీలనలో ఎమ్మెల్యేతో పాటు రైతులు, రైతు సంఘాల నాయకులు, సాంకేతిక అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.రైతులు మళ్లీ ఇలాంటి సమస్య లు ఎదుర్కోకూడదు. దీన్ని శాశ్వత పరిష్కారం చేసే ప్రణాళికలు రూపొందించమని ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాచవరం (కాసారం) కెనాల్ చైర్మన్ కానూరి కిషోర్, నీటి సంఘం మాజీ అధ్యక్షులు యానాల గోపీచంద్, గింజుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాయనా టిఫిన్ బాగుందా?

**- ఆహార పదార్థాల నాణ్యత ఎలా ఉంది?**

**- అన్న క్యాంటీన్ లబ్ధిదారులతో కలెక్టర్ లక్ష్మీశ మాటామంతీ**

**- గాంధీనగర్ అన్న క్యాంటీన్‌ను సందర్శించిన కలెక్టర్**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 16 (రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, ముఖ్యమంత్రి సంకల్పానికి అనుగుణంగా అన్నార్తులకు ఆత్మీయత పంచే అన్న క్యాంటీన్లలో నిర్వహణ పరంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తు న్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.బుధవారం కలెక్టర్ లక్ష్మీశ గాంధీనగర్‌లోని అన్న క్యాంటీన్‌ను సందర్శించి కార్యకలాపాలను పరిశీలిం చారు. అల్పాహారం కోసం క్యాంటీన్‌కు వచ్చిన వారితో మాట్లాడి క్యాంటీన్ సమయానికి తెరుస్తున్నారా? ఆహార పదార్థాల నాణ్యత ఎలా ఉంది? ఏమైనా ఫిర్యాదులున్నాయా. అని అడిగి తెలుసుకున్నారు. ఆహార పట్టిక, టోకెన్ కౌంటర్, ఆహార పదార్థాలను వడ్డిస్తున్న స్థలం, డైనింగ్ ఏరియాతో పాటు పరిశుభ్రమైన స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏర్పాట్లు పరిశీలించారు. అన్న క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, అపరిశుభ్రత అనేది మచ్చుకైనా కనిపించకూడదని సిబ్బందికి స్పష్టం చేశారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాల ను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టడంలో ఉన్న ఆనందం మరెక్కడా లభించదని, ఇలాంటి మంచి కార్యక్రమంలో భాగమవుతూ నిబద్ధతతో సేవలందించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి క్యాంటీన్‌లో నూ అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యాంటీన్ల నిర్వహణకు ప్రత్యేకంగా ఇన్‌ఛార్జ్‌లకు బాధ్యతలు అప్పగించడం జరిగిందని, లబ్ధిదారుల నుంచి తీసుకుంటు న్న ఫీడ్‌బ్యాక్‌ను నిరంతరం విశ్లేషిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## టీబి ముక్త భారత్ అభియాన్ భాగంగా టీబి వ్యాధి పట్ల అవగాహన



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 16 (రిపబ్లిక్ న్యూస్)**

టీబి ముక్త భారత్ అభియాన్ లో భాగంగా జిల్లాలో జరుగుతున్న టీబి వ్యాధి పట్ల, ప్రజల్లో అవగాహన కల్పించుట, వ్యాధి నిర్ధారణ చర్యలు, వ్యాధి ని పడ్డ వారికి ఉచితంగా ఇచ్చు మందులు, ఈ వ్యాధి, రాకుండా తీసుకొను, ముందస్తు చర్యల ను, జాగ్రత్తలను, అవగాహన కార్యక్రమాలను, పరిశీలించు టకు, కేంద్ర ప్రభుత్వం టీబి డివిజన్ కు సంబంధించిన, సి టి డి బృంద సభ్యులు, ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ సందర్శించ డం జరిగింది. ఈ సందర్భనలో భాగంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏపీఐఐసీ కాలనీ సందర్శించడం జరిగింది. ఇక్కడ జరుగుతున్న టీబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమమును నిశితంగా పరిశీలించి, తగిన సూచనలు సలహాలు అచటి వైద్యాధికారికి ఇవ్వటం జరిగినది. తదుపరి సిద్ధార్థ వైద్య కళాశాలలోని సి డి యస్ టి -టి బి-లాబ్ ను సందర్శించి అక్కడ లేబరేటరీ లో జరుగుతున్న పరీక్షలను పరిశీలించడం జరిగినది. ఈ కేంద్ర బృంద సభ్యులలో డాక్టర్ భావనీసింగ్ కుశ్వహ, టీబి ఆఫీసర్ సి టి డి-ఎమ్ ఓ హెచ్ ఎఫ్ డబ్ల్యూ, మిస్టర్ డి.ధర్మారావు, మిస్టర్ గంగాధర్ దాస్, జె డి. రమేష్ ని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారినిణి వారు, పుష్పగు చ్ఛంతో ఆహ్వానించి, వారితో కలిసి కార్యక్రమాల పరిశీలనకు వెళ్లడం జరిగినది.

# ఎమ్మెల్యే సౌమ్య పై నిరాధార ఆరోపణలు చేస్తున్న

# ఎం ఎల్ సి అరుణ్ కుమార్ వ్యాఖ్యలకు ఖండన.

## ప్రజాతీర్పు వెనుక వాస్తవం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై16 (రిపబ్లిక్ న్యూస్)** గడిచిన ఐదేళ్ల వైఎస్సార్సీపీ మొండితోక సోదరుల అరాచక పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలు, దోపిడీలు, దారుణాలపై తంగిరాల సౌమ్య చేసిన విమర్శల్లో 'షూరిటీ' ఉంది కాబట్టే, ప్రజలు మీకు ఘోర పరాజయాన్ని 'గ్యారెంటీగా' అందించారన్న కఠోర వాస్తవం మొండితోక సోదరులకు ఇంకా తలకెక్కక పోవడం అత్యంత దురదృష్ట కరం. కాగితాలపై అభివృద్ధిని చూపిస్తూ, ఐదేళ్లు కల్లబొల్లి కబుర్లతో కాలక్షేపం చేసిన పథకాలను, సంవత్సరం తిరక్కుండానే ఆచరణలోకి తీసుకురావడానికి తంగిరాల సౌమ్య నిరంతరం కృషి ఫలిస్తూ అభివృద్ధి పథంలో దూసుకు పోతు సుపరిపాలన,అందిస్తున్న కూటమి ప్రభుత్వ ప్రగతిని చూసి, అంతులేని అసూయ, ఈర్ష్య, ద్వేషం, అక్కసుతో మీరు 'సభ్యత', 'సంస్కారం' మరిచి నిరాధారమైన, దిగజారుడు విమర్శలకు సిద్ధపడ్డారని స్పష్టమవుతోంది. మీ వ్యాఖ్యల్లో నే అసంబద్ధత – "డమ్మీ" డ్రామా నందిగామ నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలు, దారుణాలు, వైసీపీ కార్యకర్తలు, నాయకులపై అక్రమ కేసుల పర్వం %-% వీటన్నింటి వెనుక సౌమ్య ఉన్నారని పేజీలకు పేజీలు దారుణమైన విమర్శలు రాస్తూనే, అదే అదే పెన్నుతో చివరన ఆవిడ "డమ్మీ శాసన సభ్యురాలు" అంటూ మరో విమర్శకు దిగడం మీ దిగజారుడుతనాన్ని, 'మతిస్థిమితం' లేని స్థితిని స్పష్టం చేస్తుంది. ఈ రెండు ఆరోపణలు పరస్పర విరుద్ధమ న్న కనీస జ్ఞానం లేదా మీకు

అన్ని దుశ్చర్యలకు సౌమ్య బాధ్యురాలని మీ విమర్శ నిజమైతే, ఆవిడ డమ్మీ అభ్యర్థి ఎలా అవుతారు. ఒకవేళ మీరు చెప్పినట్టు ఆవిడ కేవలం డమ్మీనే అయితే, ఇవన్నీ ఆవిడ చేస్తుందని ఎలా ఆరోపిస్తారు?

మీ విమర్శల్లోని ఈ అసంబద్ధత, మతిస్థిమితం లేని జగన్ రెడ్డి విమర్శలను గుర్తుకు తెస్తున్నాయి. మీ వ్యాఖ్యలు చూస్తుంటే, మీరూ కూడ లండన్ నుండి 'మతిస్థిమితం' కోసం మందులు తెచ్చుకోవడం అవసరమని స్పష్టమవుతోంది.

**తానా వేదికపై అసూయ - పెట్టుబడులపై అజ్ఞానం**

"తానా సభలకు వెళ్లి పెట్టుబడులు తీసుకొస్తారని ఆశగా ఎదురు చూస్తున్నామం టూ" మీరు చేసిన వ్యాఖ్యలు

నిన్న జరిగిన అమెరికా తానా సభల్లో తంగిరాల సౌమ్యకి లభించిన అపూర్వ ఆదరణ, మర్యాదలు చూసి మీరెంత స్థాయిలో ఈర్ష్య, ద్వేషాలకు గురయ్యారో మాత్రమే స్పష్టం చేస్తున్నాయి.

**. అక్రమ కేసుల ఆరోపణలు - మీ స్వార్థానికి బలైనవారు!**

వైసీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు




కడుతున్నా రంటూ మీరు చేసిన విమర్శలు %-% "రప్ప రప్ప అని సినిమా డైలాగ్ మాత్రమే చెప్పాను నేను ఎవరిని రెచ్చగొట్టలేదంటూ" అరుణ్ కుమార్ చెబుతున్న సినిమాటిక్ కబుర్ల వంటివి మాత్రమే అని ప్రజలందరికీ తెలుసు. మీ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కొందరిని రెచ్చగొట్టి, సోషల్ మీడియాలో మహిళలను, ఇతరులను తీవ్రంగా కించపరిచిన వారు, మిమ్మల్ని నమ్ముకుని అక్రమాలు చేసిన వారు మాత్రమే కేసులు ఎదుర్కొంటున్నారు తప్ప, అమాయకులైన వారెవరికీ నష్టం జరగడం లేదు. ఈ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా అక్రమ కేసులు బనాయించలేదన్న వాస్తవాన్ని మీరు గుర్తించాలి. తెలుగుదేశం కార్యకర్తలైనా సరే, ఎవరైనా అర్థరహితమైన, వ్యక్తిగత విమర్శలు చేస్తే చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని, మీ జగన్ రెడ్డి భారతి పై విమర్శలు చేసిన టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తపై కేసు కట్టి, జైలుకు పంపిన విషయంలో ఇదే స్పష్టమైందని ప్రజలంతా గమనించారు. చట్టం ముందు అందరూ సమానులే పూడికతీత పై తప్పుడు ప్రచారం!వర్షాకాలానికి ముందు చెరువులు, కాలువలలో పూడికతీత, మట్టిని రైతులు వినియోగించుకోవడం అనేది రాష్ట్రవ్యాప్తంగా జరిగే సాధారణ, నిరంతర ప్రక్రియ. ఈ సహజమైన పనిలో మీకు అక్రమాలు కనిపించడం మాత్రమే అసహజం. మీరు ప్రతి పనిలో అక్రమాలు చేశారు కాబట్టి, అందరూ అలాగే చేస్తారని భావించి విమర్శలు చేస్తున్నారని అర్థమవుతోంది. మీ అసలు స్వరూపం.

"జగనన్న కాలనీల" పేరుతో స్థలాలను మెరక చేయడానికి, ఎకరానికి 5 లక్షలకు పైగా గ్రావెల్ తోలకాల బిల్లులు పెట్టుకుని కోట్లాది రూపాయలు దండుకున్న మీ అక్రమాలు ప్రజలందరికీ తెలిసినవే. ఆ సందర్భంగానే మీకు "వసూల్ బ్రదర్స్" అన్న ముద్దు పేరు వచ్చిందన్న వాస్తవం కూడా మీకు విదితమే. ఆ జగనన్న కాలనీలకు తరలించిన కోట్లాది రూపాయల గ్రావెల్‌కు ఒక్క కొనుగోలు బిల్లు కూడా ఈనాటికీ సమర్పించలేదన్నది కఠోర వాస్తవం. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా విచారణ ప్రారంభం కాబోతోందిబీ మీ అక్రమాలకు తగిన శిక్ష పడే రోజు ఆసన్నమైంది!

**నిరాధార ఆరోపణల పరంపర.**

ప్రస్తుత ప్రభుత్వంపై గ్రావెల్ తవ్వకాల గురించి మీరు చేస్తున్న విమర్శలు అర్థరహితం. ప్రస్తుతం అక్రమాల జగనన్న కాలనీలు లేవు, రియల్ ఎస్టేట్ వెంచర్లు లేవు. ఇంక గ్రావెల్ తవ్వకాలకు ఆస్కారం ఎక్కడ ఉంటుంది? కేవలం మీ నిరాధారమైన ఆరోపణల్లో తప్ప! అదేవిధంగా, ఉచిత ఇసుక విధానంపై మీ విమర్శలు కూడా అసంబద్ధం. ప్రజలకు అవసరమైన మేరకు, అందుబాటులో ఉన్న చోట ఇసుకను ఉచితంగా అందిస్తున్నప్పుడు, దోపిడీకి, అక్రమాలకు ప్రభుత్వానికి ఆస్కారం ఎక్కడిది? హైదరాబాద్ ఇసుక తోలకం ఒక అభూత కల్పన మాత్రమే శవ రాజకీయాలకు సిగ్గు లేదా? ఇది మీ నిజస్వరూపం! ఇక ఉపాధి హామీ పథకం కార్మికురాలి మరణంపై మీరు కనబరిచిన అంతులేని ఆవేదన అద్భుతమైన నటన మాత్రమే. ఆ దురదృష్టకర మరణానికి కారకులైన రెండు కుటుంబాల వారు సముచిత రీతిలో సర్దుబాటు చేసుకున్నారు. ఆ మరణానికి కారణమైన వాస్తవ పరిస్థితులు, నేపథ్యం అక్కడి స్థానికులతో పాటు మీకు తెలుసు అయినా ఆ మరణం నుండి రాజకీయలబ్ధి పొందాలనుకోవడం మీ నీచ నైజాన్ని తెలియజేస్తుంది. దీన్ని వక్రీకరించడానికి మీ కారణమేమంటే, మీ అన్నగారైన మొండితోక జగన్మోహన్ రావు ఐదేళ్ల అరాచక పాలనలో, ఆయన హాస్పిటల్‌లో అనేక మంది వైద్యం వికటించి మరణించినప్పుడు, మీరు అధికార దుర్వినియోగంతో, బెదిరింపులతో కేసుల్లేకుండా చేసి, హాస్పిటల్ చుట్టూతా పోలీస్ యంత్రాంగాన్ని మొత్తం మోహరించి మారణకాండను సృష్టించినట్టే అందరూ చేస్తారన్నది మీ అపోహ మాత్రమే... లేదా, మీ ఒంటికంటుకున్న బురదను అందరికీ పూయాలనే మీ దురాలోచన మాత్రమే!

మీ నీచ రాజకీయాలకు ప్రజలు చెప్పుతో కొట్టిన రీతిగా బుద్ధి చెప్పినా మీకు మార్పు రాకపోవడం దురదృష్టకరం. ఎన్నికల్లో ఓడిపోయిన వెంటనే రాజీనామా చేస్తా అని ప్రగల్భాలు పలికిన ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ ఆ ప్రకటన మరిచి నెలకోసారి నియోజక వర్గానికి విజిటింగ్ ప్రొఫెసర్లా వచ్చి విమర్శలు చేయడం సిగ్గుచేటు. ముందుగా మీ పదవికి మీరు ప్రకటించినట్లు రాజీనామా చేస్తే మాత్రమే విమర్శించే అర్హత ఉంటుందని గ్రహించండి. మీ వ్యవహార శైలితో రాబోయే ఎన్నికల్లో కనీసం పోటీ చేసే అర్హతను కూడా కోల్పోయారన్నది వాస్తవం. ఇలాంటి నిరాధార మైన, తప్పుడు ఆరోపణలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోలసి వస్తుందని హెచ్చరిస్తున్నాం.

# దళారీ వ్యవస్థను సహించేది లేదు

**- రైతుబజార్లలో అవకతవకల ఆనవాళ్లు కనిపిస్తే కఠిన చర్యలు**

**- పూర్తి పారదర్శకతతో వినియోగదారులకు సేవలందించాల్సిందే**

**- గాంధీనగర్ రైతుబజార్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 16 (రిపబ్లిక్ న్యూస్)** రైతుబజార్లలో దళారీ వ్యవస్థతో పాటు ఎలాంటి అవకతవకల ఆనవాళ్లు కనిపించినా సహించేది లేదని. పూర్తి పారదర్శకతతో వినియోగదారు లకు రైతు బజార్లు సేవలందిం చాల్సిందేనని, ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు.బుధవారం ఉదయం కలెక్టర్ లక్ష్మీశ విజయవాడ గాంధీనగర్ సాంబమూర్తి రోడ్డు రైతు బజార్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కూరగాయల విక్రయ స్టాళ్లను పరిశీలించి, ధరల పట్టికలను పరిశీలించారు. వినియోగదారులతో మాట్లాడి రైతు బజారు ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఎస్టేట్ అధికారి విధుల్లో లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. దివ్యాంగ కేటగిరీలో ఓ వ్యక్తికి స్టాల్‌ను కేటాయించగా ఆ స్టాల్‌లో వేరొకరు ఉండటంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. రైతు బజార్ల ద్వారా వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలను నిర్దేశ రేట్ల ప్రకారం అందించా లని, స్టాల్ల నిర్వాహకులు వినియోగదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. ఎవరికి కేటాయిం చిన స్టాళ్లను వారే నిర్వహించా లని, మధ్యవర్తులు, దళారులు తిష్ట వేస్తే సహించేది లేదని, రైతు బజార్ల స్ఫూర్తికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. స్టాల్‌ను ఏ కేటగిరీ కింద కేటాయించారు? ఎవరికి కేటాయించారు? తదితర వివరాలుతో కూడిన బోర్డును స్టాల్‌లో ప్రదర్శించా ల్సిందేనని, కూరగాయల ధరల వివరాల బోర్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. విధి నిర్వహణ లో అలసత్వం కనిపించినా, రైతు బజార్ల సేవల విషయంలో పారదర్శకత లోపించినా ఎస్టేట్ అధికారులను సస్పెండ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. రైతు బజార్లు లోపల, బయట ఎక్కడ పాలిథీన్ సంచులు కనిపించినా అందుకు ఎస్టేట్ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంద ని, వినియోగదారులు క్లాత్ లేదా జ్యూట్ బ్యాగులు ఉపయోగించేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. ప్లాస్టిక్ విచ్చలవిడి వినియోగంతో పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు కలుగుతుందని, ప్లాస్టిక్ వినియోగం దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచించారు.

# నందిగామలో టీడీపీ కార్యకర్త బరితెగింపు

**- ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ ను చంపేస్తానని బెదిరింపు.**




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 16 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామలో టీడీపీ కార్యకర్త అజయ్ బరితెగింపు ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ ను చంపేస్తానని బెదిరింపు.– టీడీపీ అధిష్ఠానం అనుమతి ఇస్తే 24 గంటల్లో వైయస్ఆర్సీపీ నేతలను రప్పా రప్పా రంపతో కోసి పడేస్తానని వార్నింగ్– ఈ మేరకు వీడియోలు పోస్ట్ చేసిన కంచికచర్ల టీడీపీ కార్యకర్త అజయ్– టీడీపీ కార్యకర్త అజయ్ పై చర్యలు తీసుకోవాలని కంచికచర్ల పీఎస్ లో ఫిర్యాదు చేసిన వైయస్ఆర్సీపీ నేతలు.

# ప్రగతి సూచికలపై ప్రత్యేక దృష్టిపెట్టండి

**- వృద్ధి లక్ష్యాల సాధనకు ప్రణాళిక ప్రకారం పనిచేయండి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 16 (రిపబ్లిక్ న్యూస్)**జిల్లా స్థూల ఉత్పత్తి (జీడీడీపీ), స్థూల విలువ జోడింపు (జీవీఏ) పెంపు లక్ష్యంగా రూపొందిన జిల్లా, నియోజకవర్గ దార్శనిక ప్రణాళికల లక్ష్యాలను చేరుకోవాలంటే కీలక ప్రగతి సూచికలపై ప్రత్యేకంగా దృష్టిసారించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.బుధవారం కలెక్టర్ లక్ష్మీశ.. పరిశ్రమలు, ఉద్యాన, పౌర సరఫరాల శాఖల అధికారులతో స్వర్ణాంధ్ర విజన్ – కీలక ప్రగతి సూచికలు (కేపీఐ)పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా సూచికలను గుర్తించడం జరిగిందని.. ఈ సూచికల్లో ప్రగతి మొత్తం జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు. ప్రగతి సూచికల్లో పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. 30 శాఖలకు సంబంధించి 523 కీలక ప్రగతి సూచికలు ఉన్నాయని.. పరిశ్రమల శాఖకు 20, ఉద్యాన శాఖకు 5, ఆహారం, పౌర సరఫరాల శాఖకు మూడు సూచికలు ఉన్నాయని వివరించారు. ఎంఎస్ఎంఈల్లో కొత్త పెట్టుబడులు, ఎగుమతుల విలువ పెంపు, పరిశ్రమల్లో ఉపాధి సృష్టి, మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు తదితరాలపై పరిశ్రమల శాఖ దృష్టిసారించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా సూక్ష్మ సేద్య విస్తీర్ణం, ఉద్యాన పంట సాగు విస్తీర్ణం, ఉద్యాన పంట ఉత్పాదక తను పెంచడంపై ఉద్యాన శాఖ అధికారులు దృష్టిసారించాల న్నారు. అదేవిధంగా జాతీయ ఆహార భద్రతా చట్టం పటిష్ట అమలు, ఎల్‌పీజీ, పీఎన్‌జీ కనెక్షన్లకు సంబంధించిన సూచికలు పౌర సరఫరాల శాఖ పరిధిలో ఉన్నట్లు వివరించారు. వివిధ అంశాల్లో ప్రగతిని నిర్దేశించిన టైమ్ పీరియడ్‌కు అనుగుణంగా ఆన్‌లైన్లో నమోదు చేయాల్సి ఉంటుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, పౌర సరఫరాల అధికారి ఎ.పాపారావు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరాంపురం సచివాలయం లో డిజిటల్ అసిస్టెంట్ సతీష్ అగ్రికల్చర్ అసిస్టెంట్ రాజేష్ కి ఘనంగా సన్మానం



**కాకినాడ జిల్లా ప్రతినిధి జులై 16, ( రిపబ్లిక్ న్యూస్)** కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం శ్రీరాంపురం గ్రామ ససివాలయంలో ఈరోజు గత ఐదు సంవత్సరాలుగా డిజిటల్ అసిస్టెంట్ సతీష్ కుమార్, అలాగే అగ్రికల్చర్ అసిస్టెంట్ , రాజేష్ ఉద్యోగం పట్ల సమయపాలనతో ప్రజలకు ప్రభుత్వం వారికి ఇచ్చిన బాధ్యత పట్ల సక్రమంగా నిర్వహించడంతోపాటుగా ప్రజల పట్ల మంచి వారు వృత్తి నిర్వహణంలో ఎటువంటి అవకతవకలు లేకుండా పనిచేయడం పట్ల గ్రామస్తులు ససివాలయం బృందం ఇక్కడ ఇక్కడ నుండి మరొక మండలానికి తమ ఉద్యోగరీత్యా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా సాలువతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎరిఫేర్ అసిస్టెంట్, ఉదయ్, హెల్త్ డిపార్ట్మెంట్, ఎం. ఎల్. హెచ్. పి. వరలక్ష్మి, ఏఎన్ఎం నవయుగ, అంగనవాడి వర్కర్స్, గ్రామపంచాయతీ స్లిప్పర్స్, సింహాచలం, గ్రామ ప్రజలు యూత్ సభ్యులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## నేడు రాష్ట్ర పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు డిజిపి,ని కలిసిన బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు బృందం

**విజయవాడ (రిపబ్లిక్ న్యూస్) జూలై 16**



మదనపల్లి లో జరుగుతున్న పోలీసుల అరాచకాలపై నేడు రాష్ట్ర పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు డీజీపీ గారిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది, బుద్ధుని కొండ లో బుద్ధుని తల నరికిన ఉన్మాదులను అరెస్టు చేయాలని, ప్రజా ఉద్యమకారులపై పెట్టిన తప్పుడు కేసులు ఉపసంహరించుకోవాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాడని, మరియు దళిత నాయకుల పట్ల పోలీసులు అవలంబిస్తున్న తీరుపై మాట్లాడడం,తగు చర్యలు తీసుకోమని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజనసేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ చందు, భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలకుంట,శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా ఎస్పీపై కేసులు పెట్టండి.

**- బహుజన సేన.**

**కుప్పం నియోజకవర్గం లో బహుజన సేన ఆధ్వర్యంలో జులై 18 నుండి 20 వరకు అన్ని మండలంలో అన్ని ప్రజాసంఘాలతో మరియు ఇండియా కూటమి పార్టీలతో ఐక్య వేదిక**





కుప్పం, **(రిపబ్లిక్ న్యూస్) జూలై 16 :**బుద్ధుడి తల తొలగించిన ఘటనపై నిరసన తెలిపిన బాస్ నాయకులపై తప్పుడు కేసులు నమోదు చేయడమే గాక, బాస్ అధినేత పీటీయం శివప్రసాద్ గారిని పోలీస్ స్టేషన్ లో నిర్భందించి, అతనికి గుండె పోటు వచ్చేందుకు కారణమైన అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుపై కేసులు నమోదు చేయాలని, కుప్పం నియోజకవర్గం లో జూలై 18 నుండి 20వ తేదీ వరకు అన్ని మండలాల్లో అన్ని ప్రజా సంఘాలు, ఇండియా కూటమి పార్టీలతో బహుజన సేన ఆధ్వర్యంలో ఐక్యవేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. ఈనెల 28 న మదనపల్లెలో నిర్వహిస్తున్న "జైల్ భరో" నిరసన కార్యక్రమానికి కుప్పం ప్రాంతం నుండి పెద్ద సంఖ్యలో జనసమీకరణ చేస్తామని బహుజన సేన నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన రాష్ట్ర కార్యదర్శిగోవిందప్ప, చిత్తూరుజిల్లా అధ్యక్షులు బుర్ర సతీష్, ఉపాధ్యక్షులు కుమార్, చిత్తూరు జిల్లా జనరల్ సెక్రటరీ శివకుమార్, కుప్పం టౌన్ బీసీ అధ్యక్షులు మంజునాథ్, మల్లనూరు పంచాయతీ అధ్యక్షులు దొరై, పెద్ద బంగారు నాతం,పంచాయతీ అధ్యక్షులు మునిరాజు, కొలమాడుగు పంచాయతీ అధ్యక్షులు చౌడప్ప, శాంతిపురం యూత్ మండల కార్యదర్శి వేణు, బహుజన సేన నాయకులు గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ శ్రీనివాస బి.ఎడ్ కళాశాలను సందర్శించిను విద్యాశాఖాధికారి

**కర్నూలు, ప్రతినిధి జులై 16 (రిపబ్లిక్ న్యూస్)**





కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. శామ్యూల్ పాల్ నాయకత్వ శిక్షణా కార్యక్రమం జరుగుతున్న శ్రీ లక్ష్మీ శ్రీనివాస బి.ఎడ్ కళాశాలను సందర్శించారు. పాల్గొన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులతో ఆయన సంభాషించారు. ఆయన ప్రసంగంలో ఉపాధ్యాయ తరగతుల పర్యవేక్షణ, విద్యా కార్యకలాపాలు, ఎస్?ఎంసీ సభ్యులతో సంబంధాలు, అభ్యాస ఫలితాలు, మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులను ప్రోత్సహించడం, ఉత్తమ పద్ధతులను కనుగొనడం మరియు నెమ్మదిగా నేర్చుకునేవారికి మద్దతు ఇవ్వడం వంటి అంశాలు ఉన్నాయి ఈ శిక్షణా కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ సెక్టోరియల్ ఆఫీసర్లు, మాస్టర్ ఫెసిలిటేటర్లు ప్రాథమిక పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారుద

## బహుజన సేన వీర్నమాల పంచాయతీ కార్యదర్శి వేణు వివాహానికి హాజరైన బహుజన సేన నేతలు

**రామకుప్పం,జులై 16(రిపబ్లిక్ న్యూస్ )**



రామకుప్పం మండలం స్థానిక వీర్నమల పంచాయతీ కార్యదర్శి వేణు వివాహానికి బహుజన నాయకులు హాజరై ఇరు దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప, ఉపాధ్యక్షులు కుమార్, చిత్తూరు జిల్లా జనరల్ సెక్రటరీ శివకుమార్, కుప్పం టౌన్ బీసీ అధ్యక్షులు మంజునాథ్, మల్లనూరు పంచాయతీ అధ్యక్షులు దొరై, పెద్ద బంగారు నాతం పంచాయతీ అధ్యక్షులు మునిరాజు, కొలమాడుగు పంచాయతీ అధ్యక్షులు చౌడప్ప, రామకుప్పం మండలం బహుజన సేన అధ్యక్షులు రమణ,శాంతిపురం యూత్ మండల కార్యదర్శి వేణు రామకుప్పం మండల బహుజన సేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు లో గంజాయి చాక్లెట్లు స్వాధీనం

**45 చాక్లెట్లు స్వాధీనం,ఒకరిని అరెస్టు, రిమాండ్**





**తాండూరు జూలై 16 (రిపబ్లిక్ న్యూస్)**తాండూరు పట్టణంలో గంజాయి కలిపిన చాక్లెట్ల పోలీసులు స్వాధీనం చేసుకొని ఒకరి అరెస్టు చేసి , రిమాండ్ కు తరలించారు. జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు తాండూరు పట్టణంలోని సాయి పూర్ లోని నంబర్ వన్ స్కూల్ సమీపంలో ఒక వ్యక్తి నుండి 45 గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఇతను ఉత్తరప్రదేశ్ కు చెందిన వినేష్ నాయక్ గా గుర్తించారు. అతను తన స్నేహితులను కలవడానికి కర్ణాటకలోని సేడం నుండి తాండూర్ కు వచ్చినట్లుగా తెలుస్తుండు ఇతను పీచు మిఠాయిలను కూడా విక్రయిస్తున్నట్లుగా తెలిసింది. అతను వద్ద గంజాయి కలిపిన చాక్లెట్లు ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. పోలీసులు అదుపులో తీసుకొని విచారణ చేయగా ఆయన వద్ద 45 గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లుగా పట్టణ సిఐ సంతోష్ కుమార్ తెలిపారు.

## సాతనూరులో సుపరిపాలనలో తొలి అడుగు











**మంత్రాలయం జూలై 17(రిపబ్లిక్ న్యూస్):-**

కోసిగి మండలం సాతనూరు గ్రామం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని అనంతరం పంప్ హౌస్ లను ప్రారభించిన మంత్రాలయం తెదేపా ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ సంవత్సర కాలంలో మాన్యశ్రీ సీఎం నారా చంద్రబాబునాయుడు గారు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమాన్ని ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించిన మంత్రాలయం తెదేపా ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే సాతనూరు గ్రామ అభివృద్ధి లక్షల రూపాయలు ఖర్చు చేశాం.పులికనుమ మరియు ముగులదొడ్డి పంపహౌజ్ ను ప్రారంభించారు. 3793 ఎకరాల రైతులకు సాగునీరు అందిచడమే మా కూటమి ప్రభుత్వ లక్ష్యం.అలాగే మంత్రాలయం మండలం బూదురు పంపు హౌస్ ను మాధవరం మాజీ సర్పంచ్ మరియు రాఘవేంద్ర రెడ్డి సోదరుడు ఎన్. రఘూనాథ్ రెడ్డి మోటర్ ఆన్ చేసి 870 ఎకరాలకు నీరు వదిలారు.ప్రజాసేవ నాకు కొత్త ఏం కాదు ఊహించిన దానికంటే ఎక్కువ మన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా టీడీపీ స్వర్ణమంత్రాలయం విజన్ 2047ను మనం లక్ష్యంగా పెట్టుకున్నాం.డబల్ ఇంజిన్ సర్కారు ఉంటే ఎలా ఉంటుందో చూపిస్తున్నాం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి అన్నారు .పై కార్యక్రమంలో మండల నాయకులు పల్లెపాడు రామిరెడ్డి, జ్ఞానేష్ గారు,తోవి రామకృష్ణ గారు, సొసైటీ చైర్మన్ నాడిేనేని అయ్యన్న గారు, వక్రని వెంకటేష్,నాడిగేనేని తాయన్న, హొలుగుందా కోసిగియ్య,సాతనూరు కోసిగియ్య చింతలగేని నర్సిరెడ్డి,అరివిలి వీరేష్ గ్రామ నాయకులు బిటి నాగేంద్ర, రామిరెడ్డి, వెంకటేశ్వర్లు,ముందుకప్ప, నజీర్, రాజు, ప్రభు %చీ%.ఈరన్న మరియు టీడీపీ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారులి

## నాగల్ గిద్ద మండలంలో పలువురిని పరామర్శించన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యేమహారెడ్డి భూపాల్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై17రిపబ్లిక్ న్యూస్**



నాగల్ గిద్ద మండలం మాయినెల్లి గ్రామానికి చెందిన వార్డు మెంబర్ రమేష్ గారు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వాళ్ళ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి మరియు అదే గ్రామానికి చెందిన సాగర్ రమేష్ గారు ఇటీవల మరణించడంతో వారి కుమారులు సాగర్ ప్రభు గారిని పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి , వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పండరి, మాజీ సర్పంచ్ విట్టల్ రావు, బసవరాజ్, రమేష్, శివరాజ్ ప్రభు తదితరులు ఉన్నారు.

నాగల్ గిద్ద మండలం గోవింద్ నాయక్ తండా అధ్యక్షుడు పాండు జాదవ్ తండ్రి గుండెకు శస్త్రచికిత్స అయిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న ,నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పండరి, గ్రామ అధ్యక్షులు సుభాష్ రావు పాటిల్, మాజీ సర్పంచులు అశోక్ రావు పాటిల్, పూల్ సింగ్, విఠల్, శివరాజ్, బస్వరాజు తదితరులు ఉన్నారు.

నాగల్ గిద్ద మండలం రేఖనాయక్ తాండ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ విట్టల్ కొడుకు శాస్త్ర చికిత్స చేసుకొని ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీశాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పండరి,గ్రామఅధ్యక్షులు సుభాష్ రావు పాటిల్,మాజీ సర్పంచ్లు అశోక్ రావు పాటిల్,ఫుల్ సింగ్,ఉపసర్పంచ్ శివరాజ్ బసవరాజ్ ఉన్నారు.

లినాగల్ గిద్ద మండలం వల్లూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావుఫ్ గారికి గుండెకు సంబంధించిన శత్రుసికిచ్చలు జరిగి ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న , నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి , వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పండరి,విఠల్ రావు పటేల్, కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పరశురాం, వారి కుమారులు సోయల్, సోఫీ తదితరులు ఉన్నారు.

## జిల్లా నూతన జర్నలిస్టుల కార్యవర్గానికి సన్మానం.

**- జగిత్యాల ముస్లిం సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూలై 16 ( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లాలో ఇటీవల జరిగిన టీయూడబ్ల్యూజే( ఐజేయూ ) ఎన్నికల్లో గెలిచిన జిల్లా కార్యవర్గాన్ని జగిత్యాల ముస్లిం సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ బారి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభంగా, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సేవ చేస్తున్న జర్నలిస్టు మిత్రులను గౌరవించాలన్నారు. టియుడబ్ల్యూజే ( ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ నిస్వార్ధంగా సేవ చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మీడియా సభ్యులను గుర్తించి తమకు సన్మానం చేయడం ఆనందంగా ఉందంటూ, ముస్లిం సెంట్రల్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు హరికృష్ణ, హైదర్ అలీ, సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్, నరేష్, కార్యవర్గ సభ్యులు మనోజ్, సాకేత, జమీర్ అలీ, శమ్ము గౌస్, జిల్లా ముస్లిం కేంద్ర కమిటీ నాయకులు ఖాజా, లియాఖాత్ అలీ,మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

## జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాల లో పాల్గొన్న పటాన్చెరు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై17రిపబ్లిక్ న్యూస్**



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని నియోజకవర్గ పరిధిలోని ఇందిరా క్రాంతి పథం మహిళా స్వయం సహాయక సంఘాలకు 58 కోట్ల 24 లక్షల రూపాయల బ్యాంకు రుణాలు, 11 కోట్ల 8 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి.హాజరైన వివిధ శాఖల అధికారులు, స్వయం సహాయక మహిళా సంఘాల గ్రూపుల సభ్యులు.

## మహిళా సమాఖ్య అద్వర్యం లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు - 2025

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై17రిపబ్లిక్ న్యూస్**









సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పోతిరెడ్డిపల్లి చౌరస్తా లో ఉన్న %ూూ=% గార్డెన్ లో జిల్లా మహిళా సమాఖ్య ఏర్పాటు చేసిన సంగారెడ్డి నియోజక వర్గ స్థాయి మహిళా సమాఖ్య అద్వర్యం లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు - 2025 లలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి

ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ

ఇందిరా మహిళా శక్తి సంబరాలను సంగారెడ్డి జిల్లాలో అధికారకంగా పండుగ వాతావరణంలో వేడుక గా జరుపుకుంటున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. స్వయం సహాయక బృందాల చరిత్ర 2000 లో మొదలైందన్నారు . స్వయం సహకార సంఘాలు అనే ఒక ఆలోచన 25 సంవత్సరాల క్రితం ఈ కార్యక్రమము మొదలుపెడితే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఏంటి అనేది మనం ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు . గ్రామీణ మహిళలు పొదుపు ను సంఘాల ద్వారా పొదుపు చేసుకోవాలన్నారు , ఆర్థికంగా ఎదగాలని ఈ కార్యక్రమాన్ని రూపొందించటం జరిగిందన్నారు . దానికి బ్యాంకు తో సహా ఆనాటి ప్రభుత్వాలు రివాల్వింగ్ ఇచ్చారన్నారు . మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం లో పావులా వడ్డీ , అభయ హస్తం పతకాల ద్వారా మహిళలను , మహిళా సమాఖ్య లను ఆర్థికంగా బలోపేతం చేశామన్నారు . కానీ గత %దీ=ూ% ప్రభుత్వం లో మహిళా సమాఖ్య ల పై వివక్ష చూపారన్నారు మంత్రి దామోదర్ నరసింహ .

ప్రజా ప్రభుత్వం ఏర్పడినా తరువాత సీఎం రేవంత్ రెడ్డి అద్వర్యం లో మహిళా సమాఖ్య లకు పూర్వ వైభవాన్ని తెచ్చామన్నారు. సంగారెడ్డి జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యం లో చేపట్టిన సంక్షేమం ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ . రాష్ట్రం లో మహిళా సమాఖ్య ద్వారా పెట్రోల్ పంపు, షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్వహణ , క్యాంటీన్ నిర్వహణ లను జిల్లా మహిళా సమాఖ్య నిర్వహిస్తోందన్నారు . గతం లో %ంఎ% కార్పొరేషన్ చైర్మన్ గా ఉన్నప్పుడు మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు జిల్లాలో రెండు ప్రాంతాల్లో 5ఎకరాల చొప్పున 10 ఎకరాల ప్రభత్వ భూమి ని కేటాయించామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ . మహిళలను పరాశక్తి గా అభివర్ణించారు . కూతురు గా , చెల్లి గా , అమ్మగా . భార్య గా ఒక మహిళా తన కుటుంబాన్ని బాధ్యతతో , క్రమశిక్షణ తో ముందుకు తీసుకెళ్తుందన్నారు . మహిళా సంక్షేమం , సాధికారత కోసం ప్రజా ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. మహిళలు ఇంకా ముందుకు రావాలని ఆకాక్షించారు , జిల్లాలో జాతీయ రహదారుల వెంట ఉన్న ఒకటి , రెండు ఎకరాల ప్రభుత్వ భూములు ఉంటే మహిళా సమాఖ్య కు కేటాయించాలన్నారు . మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలను కల్పించాలన్నారు . కోటి మంది మహిళలను కోటేశ్వర్లు గా తీర్చి దిద్దుతున్నామన్నారు . ఒక్కసారి మనం ఆలోచన చెసు కోవాలన్నారు. మీకు ఎన్నిసార్లు వడ్డీ లేని రుణాలు సమయానికి గత ప్రభుత్వం ఇచ్చిందో ఒక్కసారి గుండె మీద చేయి వేసుకొని ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో శాసన మండలి సభ్యులు అంజిరెడ్డి , నారాయణ ఖేడ్ ఏమ్మెల్యే డా.సంజీవ రెడ్డి , రాష్ట్ర ప్రభుత్వ వివిధ సంస్థల చైర్మన్ లు నిర్మల జగ్గారెడ్డి , ఫయీామ్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య లు పాల్గొన్నారు .

# మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు




**రాయికల్. జూలై 16( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ. ఇందిరమ్మ కమిటీ సభ్యులు జక్కుల చంద్రశేఖర్. గుర్రం మహేందర్. రౌట్ల కిష్టయ్య. గంగారం. వాసాల మానస. మంజుల. మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ మరియు తీన్మార్ మల్లన్న టీం సభ్యుల నీ సన్మానించిన జ్యోతి పండాల్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై17రిపబ్లిక్ న్యూస్**
జ్యోతి పండాల్ తన నివాసంలో ఎమ్మార్పీఎస్ మరియు తీన్మార్ మల్లన్న టీం సభ్యులని సన్మానించడం జరిగింది. 30 సంవత్సరాల నుండి అలుపెరుగని పోరాటం చేసి ఏ బి సి డి ఎస్సీ వర్గీకరణ సాధించిన మందకృష్ణ మాదిగ గారికి అండగా ఉండి వారికి సహాయం అందించి, అలాగే మొన్న మందకృష్ణ మాదిగ గారి జన్మదిన వేడుకను జరుపుకున్న సందర్భంగా పార్టీలకి అతీతంగా అందరి నాయకులను పిలిచి సన్మానించి వారి మంచి మనసుని చాటుకున్నారు, వారి మంచి మనసుని అభినందిస్తూ మన జహీరాబాద్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులని మరియు ఇన్చార్జిలందరినీ కూడా సన్మానించడం జరిగింది. అలాగే మొన్న జరిగిన తీన్మార్ మల్లన్న బీసీ మీటింగ్ కి చాలా కృషి చేసి ఆ మీటింగ్ని చాలా విజయవంతం చేసినందుకు గాను తీన్మార్ మల్లన్న టీం సభ్యులకి కూడా సన్మానం జరిగింది. ఒక్క దెబ్బకి రెండు పిట్టలు అన్నట్టుగా ఒక చిన్న గ్రామంలో ఒక్క మీటింగ్ తో రెండు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించి మన జహీరాబాద్ పేరుని ఎక్కడికో తీసుకెళ్లిన పవర్ ఫుల్ టీం కి జ్యోతి పండాల్ అభినందించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జ్యోతి పండాల్, తీన్మార్ మల్లన్న టీం జహీరాబాద్ ఇన్చార్జి నరసింహ, శ్రీకాంత్, హనుమంతు, రాకేష్, ఉల్లాస్ మాదిగ జహీరాబాద్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్, జయరాజ్ మాదిగ ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, నిర్మల్ కుమార్ మాదిగ మొగుడంపల్లి ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్, టింకు మాదిగ జహీరాబాద్ మండల ఇన్చార్జ్ ఎమ్మార్పీఎస్, సుకుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ కార్యదర్శి జహీరాబాద్, జీవన్ మాదిగ ఎమ్మార్పీఎస్, రాఘవులు, సాయికుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ఎల్ .ఓ .సి చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై17రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంనిజాంపేట్ మండలం ఎర్రగుంట తండా (నాగాధర్) చెందిన గామిని బాయ్ గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు 2 లక్షల 50 వేల రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, పండరి, మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, ఉపాధ్యక్షులు మల్గొండ,మాజీ కౌన్సిలర్ విట్టల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, మాజీ కో ఆప్షన్ సభ్యులు లయాక్, మచ్చేందర్,నాగరాజు, గుండప్ప, పండరి, తదితరులు ఉన్నారు.

# బాన్సువాడ పట్టణ శివారులోని SMB ఫంక్షన్ హాల్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై17రిపబ్లిక్ న్యూస్**
బాన్సువాడ పట్టణ శివారులోని %SMB% ఫంక్షన్ హాల్ లో బాన్సువాడ నియోజకవర్గ ఇందిరా మహిళా శక్తి సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ శ్రీ కాసుల బాలరాజు, బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయిఈ కార్యక్రమంలో %DRDO% సురేందర్, బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి దుర్గం శ్యామల, వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ సురేష్ బాబా, నాయకులు మాజీద్, ఎజాస్, యండి. దావూద్, ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా ఎలక్షన్ కన్వీనర్ గా బాలేశ్వర గుప్తా నియామకం

**కష్టపడే వ్యక్తిత్వానికి దక్కిన ఫలితం**
**రాష్ట్రవ్యాప్తంగా మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తాకు ప్రత్యేక స్థానం**
**బాలేశ్వర గుప్తా సిద్ధాంతాలను గుర్తించిన బిజెపి రాష్ట్ర అధిష్టానం**



**వికారాబాద్ జిల్లా జూలై 16 (రిపబ్లిక్ న్యూస్)**
వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం యాలాల మండల మాజీ ఎంపీపీ, బిజెపి రాష్ట్ర నాయకులు బాలేశ్వర గుప్తా భారతీయ జనతా పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర అధిష్టానం వికారాబాద్ జిల్లా ఎలక్షన్ కన్వీనర్ గా బాధ్యతలు కట్టబెట్టింది. సామాన్యుడికి కూడా అందలంవేసే బిజెపి కష్టపడ్డ ప్రతి ఒక్కరిని గుర్తించి ప్రాధాన్యత ఇస్తుందనడానికి ఇది ప్రత్యేక నిదర్శనం. గ్రామపంచాయతీ సర్పంచ్ గా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన తాళ్లపల్లి బాలేశ్వర గుప్తా అంచలంచలుగా ఎదుగుతూ యాలాల మండల పిఎసిఎస్ చైర్మన్ గా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. మండల వ్యాప్తంగా తనకున్న పేరు ప్రఖ్యాతులు, మంచి పేరుతో ఎంపీపీగా యాలాల మండల బాధ్యతలు స్వీకరించి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లారు. 2009వ సంవత్సరంలో భారతీయ జనతా పార్టీ తరపున తాండూరు అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బరిలో నిలిచారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేసిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపులో ప్రధాన భూమిక పోషించారు. జిల్లా వ్యాప్తంగా యాలాల మండలం నుండి అత్యధిక ఓట్లను బిజెపికి అందించడంలో క్రియాశీలక పాత్ర పోషించారు. తాండూరు నియోజకవర్గంలోనే అత్యధిక ఓట్లు యాలాల మండలం నుండే రావడం బాలేశ్వర గుప్తా అంకిత భావానికి, అకుంఠిత దీక్షకు ప్రత్యక్ష నిదర్శనం. తనకు అప్పగించిన ఏ చిన్న పనైనా, ఎంత పెద్ద పనైనా అల ఒకగా భుజస్కందాలపై వేసుకొని విజయ తీరాలకు చేర్చడంలో బాలేశ్వర గుప్తాకు ఎదురు లేదు. రాష్ట్ర అధిష్టానం వికారాబాద్ జిల్లా ఎన్నికల కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, ఆ బాధ్యతను ముందుకు తీసుకు వెళ్తూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయానికి కృషి చేయడమే కాకుండా ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని ఈ సందర్భంగా బాలేశ్వర గుప్త తెలిపారు. తనకు ఇంత గొప్ప బాధ్యతను కట్టబెట్టిన పార్టీ అధిష్టానానికి, తనపై నమ్మకం ఉంచి తనకు పదవి నందించడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు గారికి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారికి, వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు రాజశేఖర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. తన వెన్నంటి ఉంటూ తన విజయంలో క్రియాశీలక భూమిక పోషించిన బిజెపి కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లు విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ తాండూరు










**యాలాల జూలై 16 (రిపబ్లిక్ న్యూస్)**తాండూరు లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు శరను బసప్ప స్వగ్రామం తిమ్మాయిపల్లిలో లయన్స్ క్లబ్ తరుపున శరణు బసప్ప తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు శరను మాట్లాడుతూ.. విద్యార్థిగా నేను చదివిన ఈ పాఠశాలకు నేను తాండూరు లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా రావడం..నాకు చాలా గర్వంగా మరియు సంతోషంగా ఉందనీ అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులను,పెద్దలను,గురువులను గౌరవించండి వారు చెప్పింది వినాలి అని అన్నారు.. ఈ రోజు నా తల్లిదండ్రుల,గురువుల,పెద్దల ఆశీర్వాదంతో స్వయంశక్తితో ఎదిగి ఈ స్థాయిలో మీముందు ఉన్న,నేను పుట్టిన మన తిమ్మాయిపల్లి గ్రామం నుండి లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని ఈ రోజు నా తల్లిదండ్రులు ఈశ్వరమ్మ, శంకరప్ప గార్ల జ్ఞాపకార్థం ప్లేట్లు, గ్లాసులు పాఠశాల విద్యార్థులకు పంచడం జరిగిందనీ తెలిపారు ,అలాగే పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లు ఇవ్వడం జరిగింది మరియు పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటడం జరిగిందనీ, మీరందరు బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు,మన ఊరికి మంచిపేరు తీసుకురావాలి అన్నారు.,ఈకార్యక్రమంలో తిమ్మయి పల్లి గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ తాండూర్ క సెక్రటరీ మాంకాల నటరాజ్ మరియు లైన్స్ క్లబ్ ట్రెజరర్ బి గౌరీ శంకర్ , సల్ల దామోదర్, సోమని , బసన ప్ప , గోపాలకృష్ణ , వీరప్రసాద్ సంగప్ప అలాగే తిమ్మాయిపల్లి గ్రామ పెద్దలు విట్టల్ రెడ్డి గారు భీమప్ప గారు కృష్ణ పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీమతి అలవేలు , ఉపాధ్యాయుడు రామకృష్ణ , శ్రీమతి జయంతి గ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీమతి భాగ్యమ్మ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

# విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యంగా పనిచేయాలి

**- విద్యుత్ శాఖ ఎస్ఇ సుదర్శనం**






**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూలై 16 ( రిపబ్లిక్ న్యూస్)**
విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యంగా విద్యుత్ శాఖ సిబ్బంది పనిచేయాలని, ప్రజల ప్రాణాల పరిరక్షణకు భద్రత కల్పించే విధంగా కృషి చేసి, మెరుగైన విద్యుత్ అందించే విధంగా విధులకు పునరంకితమై పని చేద్దామని జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఇ సుదర్శనం పేర్కొన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండలాల్లో పర్యటించిన జిల్లా ఎస్ఇ సుదర్శనం విద్యుత్ శాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం 132/33కేవీ, 33/11కెవి కథలాపూర్ సబ్ స్టేషన్ లను సందర్శించి నూతనంగా నిర్మిస్తున్న సిరికొండ సబ్ స్టేషన్ పనులను సమీక్షించి త్వరితగతిన పనులు చేయాలని కాంట్రాక్ట్, అధికారులకు సూచించారు. తదనంతరం కోరుట్ల లోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో మూడు మండలాల విద్యుత్ సిబ్బందితో విద్యుత్ ప్రమాదాల నివారణ, విద్యుత్ భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించారు. జగిత్యాల జిల్లాలో విద్యుత్ ప్రమాదాల జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డీఇ మధుసూదన్, డిఇ టెక్నికల్ జిల్లా సేఫ్టీ ఆఫీసర్ గంగారాం , ఏడీఇ రఘుపతి, ఏఏఓ భూమయ్య, కోరుట్ల,మేడిపల్లి, కథలాపూర్ మండలాల ఏఈ లు, సబ్ ఇంజనీర్లు, ఓ ఏం ఆపరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలు బాధిత కుటుంబాలకు కటారి పరామర్శ





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూలై 16( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన ఏనుగు శ్రీనివాస్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల స్వర్గస్తులవగా, కార్యకర్తల ద్వారా సమాచారం అందుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొల్లపల్లి మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కటారి చంద్రశేఖర్ రావు( కెసిఆర్ ) వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం లొత్తునూర్ గ్రామంలోని పుట్టపాక సత్యం తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై16రిపబ్లిక్ న్యూస్**
మనూర్ మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన సంతోష్ రావు గారికి ఆసుపత్రికి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 15,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి లి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, పండరి, మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, ఉపాధ్యక్షులు మల్గొండ,మాజీ కౌన్సిలర్ విట్టల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, మాజీ కో ఆప్షన్ సభ్యులు లయాక్, మచ్చేందర్,నాగరాజు, గుండప్ప, పండరి, తదితరులు ఉన్నారు.

# జన్మదిన వేడుక కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి.




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై17రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ మండలం కొండాపూర్ స్కూల్ తండా గ్రామ ఆప్తుడు జాదవ్ రవి గారి కూతురి మొదటి పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గోనీ చిన్నారికి ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన ,డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి,వారితోపాటు కిషన్ రాథోడ్,సంగ్రామ్ ,బీ రాజు, సంజీవ్ .శ్రీకాంత్ , రాములు .తదితరులు పాల్గొన్నారు.

# తడ్కల్ మండల కేంద్రంలో అంధకారం లో అంబేద్కర్ విగ్రహం

**తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై17రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద వెల్గని ఐమాక్స్ లైట్ పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం అంధకారంలో ఉండడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఐమాక్స్ లైట్ మరమ్మతులు చేయాలని తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు లాల్ కుమార్ తెలిపారు. నెలలు గడుస్తున్న ఐమాక్స్ లైట్లు మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారు. రెండు రోజుల్లో ఐమాక్స్ లైట్ మరమ్మతులు చేయకపోతే మండల అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ఫోన్ ట్యాపింగ్ విచారణకు హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి




**తాండూరు, జూలై 16 (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రం లో వివాదాస్పదంగా ఉన్న ఫోన్ ట్యాపింగ్ కేసు లో విచారణ చేపడుతున్న సిట్ అధికారుల దర్యాప్తు వేగవంతంగా చేస్తున్నారు ఇందులో భాగంగా రాష్ట్రంలో ఉన్న నాయకుల ఫోన్ ట్యాపింగ్ చేసినవారిని విచారిస్తున్నారు. ఈ క్రమంలో తాండూరుకు చెందిన రాజకీయ నేతలు కూడా ఉన్నారు. బుధవారం తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి సిట్ విచారణకు హాజరైనట్లు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాజకీయ నాయకుల సెల్ ఫోన్లు టాపింగ్ కు గురయ్యాయన నేపథ్యంలో బాల్ రెడ్డి ఫోన్ కూడా ట్యాపింగ్ అయింది . దీంతో సిట్ అధికారుల విచారణకు పిలిచారు. విచారణలో భాగంగా బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో బాల్ రెడ్డి సిట్ అధికారుల ముందు హాజరయ్యారు. అధికారులు అడిగిన పలు విషయాలను వెల్లడించినట్లు చైర్మన్ బాల్ రెడ్డి తెలిపారు. సిట్ అధికారులు బాల్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం రికార్డ్ చేసుకున్నట్లు తెలిపారు.

# సాగునీటిలో ప్రత్యేక కార్యాచరణతో రాయలసీమ అభివృద్ధి



**నంద్యాల జూలై 16( రిపబ్లిక్ న్యూస్) :**
ప్రభుత్వ ఆశయ సాధన దిశగా రాయలసీమ అభివృద్ధి చెందాలంటే రాయలసీమకు ప్రత్యేక ఇరిగేషన్ కమీషన్ ఏర్పాటు చేసి సాగునీటి రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దిష్ట లక్ష్యంతో కార్యాచరణ చేపట్టినప్పుడే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి స్పష్టం చేశారు.బుధవారం నంద్యాల సమితి కార్యాలయంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ..
విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మూడో ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు గారు రాయలసీమ సాగునీటి రంగ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అని అనేక సందర్భాల్లో ప్రకటించడాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆహ్వానిస్తోందనీ.. రాష్ట్రం విడిపోయిన తదనంతరం అనేక కారణాల వల్ల రాష్ట్రం ఆర్థికమైన ఇబ్బందులు పడుతున్నప్పటికీ రాయలసీమ ప్రాజెక్టులలో కేవలం హంద్రీనీవా ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి మల్యాల నుండి నుండి కుప్పం వరకు నీళ్ల అందించాలన్న లక్ష్యంతో భారీగా నిధులను కూడా విడుదల చేసి చాలా వేగవంతంగా చేపట్టిన పనుల వలన హంద్రీనీవా ప్రాజెక్టు నిర్దేశిత 6 లక్షల ఎకరాల ఆయకట్టు లక్ష్యం సాధించాలని ఆశిస్తున్నామని బొజ్జా అన్నారు. అయితే కింద పేర్కొన్న అంశాలను దృష్టిలో పెట్టుకుంటే లక్ష్యసాధన ఆచరణ సాధ్యం కాదన్న భావన మాకు కలుగుతోందని అన్నారు.
1.ఒక టీఎంసీ నీటితో 15 వేల ఎకరాల ఆయకట్టుకు నిరందించడం.
2.ప్రధాన కాలువలతో పాటు బ్రాంచ్ కాలువలతో సహ సుమారు 700 కిలోమీటర్ల పొడవున్న హంద్రీనీవా కాల్వలలో నీటి ఆవిరి.
3.హంద్రీనీవా మొదటి దశ ప్రధాన కాలువల సామర్థ్యం పెంపు, రెండో దశ ప్రధాన కాలువ లైనింగ్ చేపట్టి సామర్థ్యం పెంచినప్పటికీ నిర్దేశిత 40 టి ఎం సి ల నీటిని ఎత్తిపోయడానికి 120 రోజుల పైగా సమయం పట్టే స్థితి ఉండడం.
4అనేక ఆరుతడి పంటల జీవితకాలం 70 నుండి 110 రోజుల కాలమే ఉండడం. ట (1.)ఈ సమయంలోపుగానే పంటలకు నీటిని అందించాల్సిన అవసరం ఉంటుంది. (2.)ఒక టిఎంసి నీటిని వినియోగించి 10 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించడం కూడా కష్టమే అయినప్పటికీ, ఆ విధంగా అందించిన ఆరు లక్షల ఎకరాలకు సుమారు 60 టి ఎం సి నీరు కావాల్సి ఉంటుంది. ఇప్పుడు అభివృద్ధి చేస్తున్న కాలువలను పరిగణలోకి తీసుకున్నా 60 టిఎంసిల నీరు అందించడానికి సుమారు 180 రోజుల సమయం పడుతుంది
5హంద్రీనీవా ప్రాజెక్టులో ఉన్న అన్ని రిజర్వాయర్ల సామర్థ్యం మొత్తం కలిపి కేవలం 8 టిఎంసిల సామర్థ్యం ఉండడం.
6.హంద్రీనీవా మొదటి ఫేస్ లో కర్నూలు జిల్లాలో అత్యంత కీలకమైన పందికోన రిజర్వాయర్ ఇన్ లెట్ సామర్థ్యం, అవుట్ లెట్ సామర్థ్యంలో కేవలం 52 శాతమే కలిగి ఉండడం.
7. డిస్ట్రిబ్యూటరీస్, పంట కాలువ నిర్మాణం చేపట్టకపోవడం. ఈ నేపథ్యంలో రాయలసీమ సాగునీటి రంగ అభివృద్ధికి సమగ్రమైన విధానాన్ని అమలుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఆ దిశగా కాకుండా హడావిడిగా, అసమగ్రంగా గతంలో చేపట్టిన కార్యక్రమాల ఫలితాలు రాయలసీమ సాగునీటి రంగ అభివృద్ధికి ఏ మాత్రం తోడ్పడకపోగా రాయలసీమ సాగునీటి రంగాన్ని అస్తవ్యస్తం చేశాయన్నారు. బచావత్ ట్రిబ్యునల్ ద్వారా కృష్ణా జలాలపై హక్కులు పొందిన ప్రాజెక్టులు, రాష్ట్ర విభజన చట్టం ద్వారా హక్కులు పొందిన తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా ప్రాజెక్టుల ద్వారా రాయలసీమలో ఇరవై ఒక్క లక్ష ఎకరాల ఆయకట్టుకు కృష్ణా జలాలు అందాల్సి వుంటే గత ప్రభుత్వాల అస్తవ్యస్త విధానాల వలన రాయలసీమలోని ప్రతి ప్రాజెక్టు అసంపూర్తిగా ఉండడం, తగిన సామర్థ్యంతో రిజర్వాయర్లు మరియు ప్రధాన కాలువలు నిర్మించికపోవడం వలన కృష్ణా జలాల లభ్యత ఉన్నప్పటికీ కేవలం ఎనిమిది లక్షల ఎకరాల ఆయకట్టుకు మాత్రమే నీరు పొందగలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అంటే రాయలసీమలో ఉన్న వ్యవసాయ యోగ్యమైన భూమి 90 లక్షల ఎకరాలలో సాగునీటి ప్రాజెక్టుల ద్వారా కేవలం 8.8% ఆయకట్టుకు మాత్రమే నీళ్లు లభిస్తున్నాయి. ఇంత తక్కువ శాతం సాగునీరు లభిస్తున్న ప్రాంతం ఆంధ్రప్రదేశ్ లో ఎక్కడా కూడా లేదని పేర్కొన్నారు. ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడమే గాకుండా తుంగభద్ర ఎగువ సమాంతర కాలువ, గుండ్రేవుల రిజర్వాయర్, వేదవతి ఎత్తిపోతల పథకం, సిద్దేశ్వరం అలుగు తదితర అంశాలను కూడా పరిగణలోకి తీసుకొని కార్యాచరణను సమగ్రంగా అత్యంత త్వరగా చేపట్టినప్పుడు మాత్రమే రాయలసీమను సస్యశ్యామలం అవుతుందని బొజ్జా స్పష్టం చేశారు. దీనికి ఒక ప్రత్యేక రాయలసీమ ఇరిగేషన్ కమిషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం వుందనీ..ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఆలోచించి యుద్ధ ప్రాతిపదికన కార్యాచరణ చేపట్టి రాయలసీమ సాగునీటి రంగ అభివృద్ధి తోడ్పడాలని బొజ్జా చంద్రబాబునాయుడు కి విజ్ఞప్తి చేసారు.

# కోర్టుల్లో పని చేసే మసాల్చిల దినసరి వేతనం పెంపు

## రోజువారి వేతనం రూ. 300 నుంచి రూ. 570 కి పెంపు

## నెలలో 26 రోజులకు వర్తింపు



**అమరావతి జూలై 16 (రిపబ్లిక్ న్యూస్):**రాష్ట్రంలోని వివిధ కోర్టులలో దినసరి వేతనంతో పనిచేస్తున్న మసాల్చీల దినసరి వేతనాన్ని రూ.300 నుండి రూ.570కి పెంచినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ బుధవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. కోర్టుల ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచడం, చిన్న చిన్న సహాయక పనులు చేసే వారు (మసాల్చిలు గా పిలువ బడుతున్నారు) దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వేతన సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించినట్లు మంత్రి తెలిపారు.ఇప్పటివరకు రోజుకు ఇస్తున్న రూ.300 వేతనాన్ని రూ.570 కి పెంచడమే కాకుండా వేతనాన్ని నెలలో 26 రోజుల వరకు వర్తింపచేస్తున్నట్లు న్యాయ శాఖ మంత్రి ఫరూక్ తెలిపారు. మసాల్చీలు ఇకనుండి నెలకు దాదాపు రూ.14,820 వరకు వేతనం పొందుతారని వెల్లడించారు. రోజువారి వేతనం చెల్లింపు సమస్యను పరిష్కరించి వేతనాన్ని పెంచి నెలలో 26 రోజులకు వర్తింపజేయడం పట్ల మసాల్చీలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు మసాల్చి లు ధన్యవాదాలు తెలిపారు.

# సుపరిపాలన అందించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

## సోమయాజుల పల్లెలో సుపరిపాలన తొలి అడుగు





**బండి ఆత్మకూరు, జులై 16, (రిపబ్లిక్ న్యూస్):-** రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం మండలంలోని సోమయాజుల పల్లె గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో ఎన్డీఏ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసిపి ఐదేళ్ల విధ్వంస పాలనలో విసుగు చెందిన రాష్ట్ర ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వానికి తిరుగులేని విజయాన్ని అందించడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుపరుస్తూ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనటువంటి వృద్ధులు,వితంతువులకు పెన్షన్ రూ 4 వేలు, వికలాంగులకు రూ 6 వేలు ఒకరోజు ముందుగానే అందించడం జరుగుతుందన్నారు. అలాగే తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్న అంతమందికి రూ 13 వేల చొప్పున వారి తల్లుల ఖాతాల్లో ఇప్పటికే జమ చేయడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఇన్చార్జి ముమ్మడి కృష్ణారెడ్డి, స్థానిక టిడిపి నాయకులు అల్లే చెన్నరెడ్డి,అల్లే ఈశ్వర్ రెడ్డి వివిధ గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హజ్ ఇన్స్పెక్టర్లకు రాష్ట్ర హజ్ కమిటీ ఘన సన్మానం

## ఉత్తమ సేవలు అందించిన స్టేట్ ఇన్స్పెక్టర్లు జిక్రీయ భాష, ఇమ్రాన్





**బండి ఆత్మకూరు,జులై 16, (రిపబ్లిక్ న్యూస్):-**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ రెండు రోజుల క్రితం విజయవాడలో నిర్వహించిన స్టేట్ హజ్ ఇన్స్పెక్టర్ల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది.స్టేట్ హజ్ ఇన్స్పెక్టర్లుగా ఉత్తమ సేవలు అందించిన జిక్రియ భాష, ఇమ్రాన్ లను రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హసన్ బాషా, ప్రిన్సిపల్ సెక్రెటరీ,మైనారిటీ వెల్ఫేర్ సి.హెచ్. శ్రీధర్ ఐఏఎస్ లు ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి వారి ఇరువురిని ఘనంగా సన్మానించారు.శాలవాలతో సత్కరించి ప్రశంసా పత్రం, మెమెంటోను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సౌదీ అరేబియా దేశంలో 2025 వ సంవత్సరములో 1618 మంది హజ్ యాత్రికులు దిగ్విజయంగా హజ్ యాత్ర పూర్తి చేసుకుని తిరిగి భారతదేశానికి వచ్చారన్నారు. దాదాపు రెండు నెలలు సౌదీ అరేబియా దేశంలో ఉండి హజ్ యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌదీ ప్రభుత్వము నుంచి అన్ని విధాల సహకారాలు పొందేలా విశేష కృషి చేసిన హజ్ ఇన్స్పెక్టర్లకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు స్టేట్ హస్ కమిటీ చైర్మన్ మైనార్టీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీలు తెలిపారు. ఇదిలా ఉండగా స్టేట్ హజ్ ఇన్స్పెక్టర్ లుగా నంద్యాల జిల్లా, మండల కేంద్రం బండి ఆత్మకూరులో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జిక్రియ భాష, ఇదే మండలంలోని కడమల కాల్వ గ్రామంలో డిజిటల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఇమ్రాన్ లు హజ్ ఇన్స్పెక్టర్లుగా ఎంపిక దీంతో వారు ఇరువురు దాదాపు రెండు నెలల పాటు డిప్యూటేషన్ పై సౌదీ అరేబియా దేశంలో విధులు నిర్వహించారు. విధి నిర్వహణలో భాగంగా హజ్ యాత్రికలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్తమ సేవలు అందించడం జరిగిందన్నారు. దీంతో అన్ని విధాల సహకారాలు అందించిన సౌదీ అరేబియా ప్రభుత్వంతో పాటు అందుకు కృషి చేసిన జిక్రియ భాష,ఇమ్రాన్ల సేవలను కొనియాడుతూ రాష్ట్ర హజ్ కమిటీ వారి ఇరువురిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లాలోని హజ్ యాత్రికులు స్టేట్ ఇన్స్పెక్టర్ల సేవలను ప్రశంసించారు. కాగా
2026వ సంవత్సరం హజ్ యాత్ర చేయాలనుకున్న ముస్లిం సోదరులు జులై 31 లోపల హజ్ కమిటీ వెబ్సైట్లో గానీ,హజ్ సొసైటీలలో గాని తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవలసినదిగా రాష్ట్ర కమిటీ సూచించడం జరిగినది.

# ముఖ్యమంత్రి పర్యటన పకడ్బందీ భద్రత



**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 16(రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు విమానాశ్రయంలో భద్రత ఏర్పాట్లను పరిశీలించిన, కర్నూలు జిల్లా కలెక్టర్ పి, రంజిత్ భాష, ఐఎఎస్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ ఐపీఎస్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారము, నంద్యాల జిల్లా మల్యాల వద్ద హెచ్ ఎన్ ఎస్ ఎస్ నుండి నీటిని విడుదల చేసే కార్యక్రమంలో భాగంగా కర్నూలు ఓర్వకల్లు విమానాశ్రమం చేరు కోనున్న సందర్భంగా కర్నూలు జిల్లా కలెక్టర్ పి, రంజిత్ భాష, జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ఏ ఐపీయస్ బుధవారము ఎయిర్పోర్టులో భద్రత ఏర్పాట్లను పరిశీలించారు, ఫోటో కాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు, ఎయిర్పోర్టులో ప్రవేశ లో దగ్గర బందోబస్తు విధులు నిర్వహించే పోలీసులు అపరమతంగా ఉండాలన్నారు, ఏ ఈ కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూల్ డిఎస్పి జెబాబు ప్రసాద్, భాస్కర్ రావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజ మూర్తి, కర్నూల్ రూరల్ సిఐ చంద్రబాబు నాయుడు, సిఐలు మహేశ్వర రెడ్డి, యశ్వంత్, ఓర్వకల్ ఎస్సై సునీల్ కుమార్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా ఉన్న మొండితోక

# అరుణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఖండిస్తున్నాం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 16 (రిపబ్లిక్ న్యూస్)**
రాజకీయాలలో హత్యలు ఉండవు ఆత్మహత్యలు మాత్రమే ఉంటాయి. మొండితోక అరుణ్ కుమార్ ఆయన గొయ్యి ఆయనే తొవ్వుకున్నారు. అధికారంలోకి రాగానే అందరిని రప నరికేస్తానంటూ మొండితోక అరుణ్ కుమార్ ఆయన బుద్ధి చూపించుకున్నారు.అధికారంలోకి రాగానే అందరిని రప నరికేస్తాము అంటే ఏ రాజకీయ నాయకుడిని ప్రజల హర్షించరు. అధికారంలో ఉన్నది మేము మీలాగా మేము అనుకుంటే కానీ మా నాయకుడు మాకు నేర్పించిన క్రమశిక్షణ, సభ్యత సంస్కారం మాకు ఉన్నాయి. ఏం మాట్లాడాలో ఏం మాట్లాడకూడ దో నాకు తెలుసు నరకడంలో కాదు మేము రప రప చూపించింది అభివృద్ధి చేసి చూపించడంలో. అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మొట్టమొదటిగా పెన్షన్ పెంచడంలో రపరప చేసి చూపించారు. డీఎస్సీ నోటిఫికే షన్ ఇచ్చాము పరీక్షలు నిర్వహించాము రప్ప రప్పగా ఇప్పుడు ఇంటర్వ్యూలు కూడా జరుగుతున్నాయి. మహిళా మణులకు రాష్ట్ర ప్రభుత్వం రప్ప రప్పగా ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించింది. గత వైసిపి పాలకుల నిర్లక్ష్యంతో అధ్వానంగా మారిన రోడ్లను రపరప గుంటలు పూడ్చి రోడ్లను బాగు చేసి చూపించాము.
పేజీల పేజీల ఆరోపణలకు ప్రతి ఒక్క దానికి క్లుప్తంగా అర్థమయ్యేలాగా ప్రెస్ నోటు పంపించడం జరిగింది. మీ నియంతృత్వ పాలనకు, రాక్షస పరిపాలనకు నందిగామ నియోజకవర్గం ప్రజలు విముక్తి కొరకు ఎన్డీఏ కూటమికి రప్ప రప్ప ఓట్లను వేసి అత్యంత భారీ మెజారిటీతో మమ్మల్ని గెలిపించి మీకు బుద్ధి చెప్పారు రప్ప రప్పగా. విదేశాలలో నిర్వహించే తెలుగు మహాసభలనుపెట్టుబడి సభలుగా ప్రస్తావించిన ఏకైక, చివరి ఎమ్మెల్సీ బహుశా మొండితోక అరుణ్ కుమార్ అయ్యి ఉంటారు. చట్ట సభలు అంటే గౌరవం ఉండదు, తానా సభలంటే కనీస పరిజ్ఞానం లేని వ్యక్తి మొండితోగా అరుణ్ కుమార్ నే చూస్తున్నాను. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పనిచేస్తుంది. తప్పకుండా ఈ సంవత్సరకాలంలో మేము చేసిన అభివృద్ధిని కరపత్రాల రూపంలో అందరికీ తెలియ పరుస్తాము. నందిగామ పట్టణం కాకాని నగర్ నందు సుపరిపాల నలో తొలి అడుగు కార్యక్రమం లో నియోజకవర్గ పరిశీలకు బచ్చుల సుబ్రహ్మణ్యం మున్సి పల్ చైర్ పర్సన్ మండల కృష్ణకుమారి కూటమినేతలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



# గ్రామ ప్రజలకు ఏ కష్టం రాకుండా చూసుకుంటా

## :తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్

**మంత్రాలయం జూలై 17(రిపబ్లిక్ న్యూస్):-**మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలంలోని వల్లూరు గ్రామంలోని కొత్త ఊరిలో నీళ్ల సమస్య ఉండడంతో ప్రజలు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో బుధవారం రోజున జెసిబి ద్వారా పైప్లైన్ వేయడం జరిగిందని తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ మాట్లాడుతూ పాత ఊరు, కొత్త ఊరుగ్రామంలో ఏ ఒక్కరూ నీటి సమస్యతో ఇబ్బంది పడకూడదన్నారు. ముఖ్యంగా గ్రామంలో ఏ సమస్యలు ఉన్న నా దృష్టికి వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఉన్నారు. గ్రామంలో ప్రజలకు ఏ సమస్య రాకుండా చూసుకుంటానని అన్నారు.ముఖ్యంగా గ్రామ ప్రజలే మా కుటుంబం అని అన్నారు. అనంతరం అడివప్ప గౌడ్ పనులను పరిశీలించారు. తదనంతరం తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ ను పాత ఊరు, కొత్త ఊరు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# రసాయన ఎరువుల వినియోగాన్ని 15-20 శాతం తగ్గించండి

- ప్రకృతి సాగు విధానాలు దిశగా రైతులను మళ్లించాలి
- నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించండి
- భూసారాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది
- ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో విస్తృత తనిఖీలు చేపట్టండి
- అవకతవకలకు పాల్పడితే కేసులు తప్పవు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 16 (రిపబ్లిక్ న్యూస్)**
రసాయన ఎరువుల విచ్చలవిడి వినియోగంతో కలిగే దుష్పరిణా మాలపై రైతులకు అవగాహన కల్పించి ప్రకృతి సాగు విధానాలు దిశగా వారిని మళ్లించాలని, నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.
బుధవారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ నుంచి ఆర్డీవోలు, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగాన్ని 15-20 శాతం వరకు తగ్గించాలని, పీఎం ప్రణమ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎరువుల వినియోగంపై మంగళ, బుధవారాల్లో జరిగే పొలం పిలుస్తోంది కార్యక్రమాల్లో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో యూరియా 12,737 మెట్రిక్ టన్నులు, డీఏపీ 2,729 మెట్రిక్ టన్నులు. ఇలా మొత్తం 33,479 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నట్లు అధికారులు వివరించగా. అవసరం మేరకు, భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా విచక్షణతో ఎరువుల ను వినియోగించాలే తప్ప ఇష్టానుసారం ఉపయోగించ వద్దని, దీనివల్ల భూసారం దెబ్బతింటుందని, పర్యావరణా నికీ ముప్పు ఏర్పడుతుందని వివరించారు. నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని, డ్రోన్లతో పిచికారీ చేసే విధానంపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించా లని ఆదేశించారు. నానో యూరియాపై ఉన్న అపోహల ను తొలగించాలని, డీలర్లుకు కూడా అవగాహన కల్పించా లన్నారు. సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో అన్ని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను విస్తృతంగా తనికీ చేయాలని, అవకతవకలకు పాల్పడితే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అగ్రి కనెక్ట్ ప్లస్ ద్వారా విద్యార్థులను పొలం సందర్శనలకు తీసుకెళ్లి భూసారం, ప్రకృతి సేద్యం, పర్యావరణ పరిరక్షణ తదితరాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, డ్వామా పీడీ ఎ.రాము, ఆర్డీవోలు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com